# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -56 | బుధవారం 06-11-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




## నాలుగేళ్ల నిరీక్షణకు తెర

7లో

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్



8 లో

## తప్పెట కళాకారుల సమస్యల పరిష్కారం కోసం మీ బిడ్డలా నేనున్నాను

ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



వివరాలు 2లో

## అందరి దృష్టిని ఆకర్షిస్తున్న షారుఖ్ ఖాన్

7 లో





## పశ్చిమ రంగారెడ్డికి మరో ఛాన్స్

రెండో ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి...
మంత్రివర్గంలో ఇతర ఎమ్మెల్యేలకు మంత్రి పదవి దక్కే అవకాశాలు తక్కువే
ఈనెల 7న రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 (జనవాహిని న్యూస్) : ఈరోజు చరిత్ర తిరగరాసిన రోజు .ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మరో సువర్ణ అవకాశం దక్కింది. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక సువర్ణ అవకాశం లభించగా... ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరో సువర్ణ అవకాశం లభించింది. అదేంటంటే... అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు గ్రామంలో పుట్టిన కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డి మొదటి సువర్ణ అవకాశం లభించింది. రెండోసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరో సువర్ణ అవకాశం దక్కింది. పల్లెలో పుట్టి

- మిగతా 2లో పేజిలో

## తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్5 జనవాహిని న్యూస్ :

తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. సీఎం పదవికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ దాదాపు పదేళ్ల పాలించారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేయబోతున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయబోతున్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో పార్టీ అగ్రనేతలతో జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పరిణామాలు, సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. డిసెంబర్ 7న ఆయన ప్రమాణస్వీకారం చేస్తారని కూడా చెప్పారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో ఇప్పటివరకు ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం

- మిగతా 2లో పేజిలో

- తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్
- మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ విజయంలో రేవంత్ కీలక భూమిక
- కాంగ్రెస్ ప్రకటనతో ప్రమాణానికి ఏర్పాట్లు
- కాంగ్రెస్ సిఎం అభ్యర్థి రేవంత్ రెడ్డి సిఎల్‌పి నేతగా రేవంత్ పేరు ఖరారు చేసిన కాంగ్రెస్
- 7న సిఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం
- మీడియా సమావేశంలో ప్రకటించిన కెసి వేణుగోపాల్
- ఉదయం నుంచి సిఎం పదవిపై వరుస భేటీలు..చర్చలు
- ఖర్గే, వేణుగోపాల్‌లతోతో డికె శివకుమార్ భేటీ
- కెసి వేణుగోపాల్‌లో ఉత్తమ్, భట్టిల చర్చ
- హైకమాండ్ పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి రేవంత్



## ఆర్ జి త్రీ ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి :రామగిరి: (జనవాహినిస్టాఫ్ రిపోర్టర్ రమేష్) సింగరేణి ఆర్జీ-3 %డ% ఏ.పి. ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ మరియు పరిసర గ్రామాలు, పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, బాల్ ఇన్ ద బాస్కెట్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక

మిగతా 4లో

## బాపట్ల వద్ద తీరం దాటిన మిచాంగ్

- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- తుఫాన్ ధాటికి నేలకొరిగిన చెట్లు
- కూలిన కరెంట్ స్తంభాలు..పలుచోట్ల విద్యుత్ అంతరాయం
- కొట్టుకు పోయిన గుడిసెలు..నీటమునిగిన పంటలు
- తీరప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు



తుఫాన్ మిచాంగ్.. తీరం దాటింది. చీరాల, బాపట్ల మధ్య.. తీరం దాటింది. తీరం దాటే సమయంలో 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గాలుల తీవ్రతకు చెట్లు కూలిపోయాయి.. విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోయాయి. కరెంట్ సరఫరా నిలిచింది. తీరం సమీపంలో.. రోడ్లపై ఉన్న చిన్న తాత్కాలిక దుకాణాలు ఈదురుగాలులకు కొట్టుకుపోయాయి.

వివరాలు 2లో



3లో

## ఆర్టీసీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

ఒకే గొడుకు కిందకు అన్ని సేవలు

నల్సాప్ట్ సంస్థతో ఆర్టీసీ ఒప్పందం

దూకుడు స్వభావంతో

## దూసుకు వచ్చిన రేవంత్



- రాజకీయాల్లో అనూహ్యంగా ఎదిగిన నేత
- కాంగ్రెస్‌లో చేరి అనతి కాలంలోనే పిసిసి చీఫ్
- కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో ప్రజాదరణ

ప్రత్యర్థులకు చుక్కలు చూపించే నాయకుడిగా పేరు గడించారు.. ప్రజల నాడి పట్టి వారిలో చైతన్యం నింపే నేతగా రాజకీయాల్లో రాటు తేలారు. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజా సమస్యలే ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేసిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా సీఎం రేసులోకి రావడంతో తెలంగాణ ప్రజల చూపంతా ఆ నేతపైనే నెలకొంది..

వివరాలు 2లో

# తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి

(మొదటి పేజి (తరువాయి)

ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క,సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై మంగళవారం సుదీర్ఘంగా చర్చించిన అగ్రనేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై చర్చించేందుకు రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి రావాలని సూచించింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే సిఎం కాబోతున్నారు. తక్కువ కాలంలో రాజకీయంగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. అనుముల రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మించారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రాంచంద్రమ్మ. వనపర్తిలో పాలిటెక్నిక్ చేశారు. తొలుత 2002లో తెరాసలో చేరారు. ఆ పార్టీలో కొంతకాలమే కొనసాగారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారి 2006లో జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తన సొంతూరైన కొండారెడ్డిపల్లి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నా.. కల్వకుర్తి నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి.. జడ్పీటీసీ సభ్యునిగా గెలుపొందడం విశేషం. అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో దాదాపు 100 ఓట్ల ఆధిక్యమున్న అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆ



తర్వాత 2008లో రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగిన ఆయన.. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై 6,989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో 14,614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శాసనసభా పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో భారాసకు వ్యతిరేకంగా పోరాడారు. 2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. 2019 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపిగా విజయం సాధించారు. 2021లో పీసీసీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన రేవంత్.. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపును తీసుకొచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనలతో నెల రోజుల్లో ఏకంగా 83 ప్రచార సభలో పాల్గొన్నారు. తన కొడంగల్ స్థానంలో గెలవడమే కాకుండా పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడమే లక్ష్యంగా ప్రచారం చేసి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు. ఈక్రమంలో తనకు తిరుగులేదన్న ధీమాలో ఉన్న కెసిఆర్‌ను మట్టి కరిపించారు. రాజకీయ ఎత్తులతో చిత్తు చేశారు.

## బాపట్ల వద్ద తీరం

# దాటిని మిచాంగ్

విశాఖపట్నం/విజయవాడ,ఫిబ్రవరి10 జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. వందల సంఖ్యలో రైలు సర్వీసులను రద్దు చేశారు అధికారులు. మచిలీపట్నం నుంచి చెన్నై వరకు సముద్రం 30 మీటర్లు ముందుకు వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెల్లూరు, కావలి మధ్య తీరాన్ని తాకిన మిచాంగ్ తుఫాన్.. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బాపట్ల, చీరాల మధ్య తీరాన్ని దాటింది. తీరం దాటిన సమయంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులకు తీవ్ర నష్టం వచ్చింది. తుఫాను ప్రభావంతో ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై, నెల్లూరు జిల్లాలో గాలుల తీవ్రత కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ వర్షాలు కొనసాగనున్నాయి. తుఫాను ఉత్తర దిశగా నెమ్మదిగా ముందుకు కదులుతోంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 100 కిలోమీటర్లు కొన్నిసార్లు 110 కిలోమీటర్లు గాలులు వీచనున్నాయి. ముంపు ప్రాంతాల్లో సముద్రం కూడా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని.. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. ఇటు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో కూడా వర్షాలు ఓ మోస్తారుగా కురుస్తున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు కొనసాగనున్నాయి.

తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై సీఎం జగన్ ఆరా తీశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఇంతియాజ్, సీఎంఓ అధికారులతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ' బాధితులకు మంచి సదుపాయాలు అందించాలి. సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూడాలన్నారు. నెల్లూరు, తిరుపతి సహా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. మనుషులు, పశువులు మరణించినట్టు సమాచారం అందితే 48 గంటల్లోగా పరిహారం అందించాలి. తుపాను తగ్గిన వెంటనే ఎన్యుమరేషన్ కూడా ప్రారంభం కావాలి. గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్ధవంతంగా చేపట్టాలని అధికారులకు

సీఎం జగన్ సూచించారు. చీరాల, బాపట్ల మధ్య పయనించి అక్కడ పూర్తిగా తీరం దాటనుందని సీఎంకు అధికారులు వివరించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో తుపాను ప్రభావం ఈ ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతోందని, ఆ జిల్లాల్లో సహాయ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. అదే సమయంలో ప్రకాశం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లనూ అప్రమత్తం చేశామన్నారు. ఇప్పటివరకూ 211 సహాయ శిబిరాల్లో సుమారు 9,500 మందిని తరలించినట్లు అధికారులు వెల్లడించారు.

తిరుపతి, నెల్లూరు, కృష్ణా జిల్లాల్లోనూ తుఫాన్ ఎఫెక్ట్ ఉంది. ఏపీలోని 10 జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయి. రాబోయే 24 గంటలు అంటే..బుధవారం రాత్రి వరకు తుఫాన్ ప్రభావం ఉంటుందని.. అతి భారీ వర్షాలు పడతాయని ప్రకటించింది వాతావరణ శాఖ. ఇప్పటికే బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాగులు, నదులు పొంగి పొర్లుతున్నాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మిగ్‌జాం తుపాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒంగోలుకు 25 కి.మీ, బాపట్లకు 60 కి.మీ, మచిలీపట్నానికి 130 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. తుపాను తీరం దాటి సమయంలో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, ఇప్పటివరకూ 211 సహాయక శిబిరాల్లో 9,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో నెల్లూరు, బాపట్ల, ప్రకాశం సహా 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

తుఫాన్ కారణంగా తీరప్రాంతాల్లో ఈదురు గాలులతో చాలా చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఉదయం 6.30 గంటల వరకు బాపట్లలో 21.36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, నెల్లూరు 28.95, మచిలీపట్నం 14.93, కావలి 14.26, ఒంగోలు 11.44, కాకినాడ 5.9, నర్సాపూర్ 5.85, అనకాపల్లి 3.35, పొదలకూరు 20.75, రేప్లలె 1.17, చిత్తూరు 1.25, నర్సారావుపేట 1.15 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో ఇప్పటికే నిజాంపట్నం హార్బర్ లో అధికారులు పదో నెంబర్ హెచ్చరిక జారీ చేశారు. తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా, గడిచిన 20 సంవత్సరాల్లో నిజాంపట్నం హార్బర్ లో పదో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం ఇదే మొదటిసారి. ప్రకాశం జిల్లాలోని చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చినగంజాం మండలంలో 15 గంటలుగా విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొల్లూరు మండలం తోకలవానిపాలెంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరింది. తీవ్ర గాలులతో పలు చోట్ల వృక్షాలు నేలకొరిగాయి. తూర్పుగోదావరి జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజమహేంద్ర వరం, రాజానగరం, అనపర్తి, మండపేట, రామచంద్రపురం, రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, అమలాపురం మండలాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. కాకినాడ, పిఠాపురం, పెద్దాపురంలోనూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జగ్గంపేట, పత్తిపాడు, తుని మండలాల్లో ఈదురుగాలులతో వరిపంట నేలకొరిగింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం, ఇతర పంటలు తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల్లూరు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. 9 మండలాల్లో ఈదురు గాలులతో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నెల్లూరు, కావలి, కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వాన కురుస్తోంది. వర్షం, ఈదురుగాలులతో చలి తీవ్రత పెరిగిపోయింది.

విజయవాడలో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఇంద్రాకీలాద్రి ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో రోడ్లు జలమయమయ్యాయి. కృష్ణా జిల్లా దివిసీమలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నాగాయలంక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వేల ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక తిరుమలలోని గోగర్భం, పాపవినాశనం జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. దీంతో ఒక్కో గేటును ఎత్తి టీటీడీ అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.

# దూకుడు స్వభావంతో దూసుకు వచ్చిన రేవంత్

హైదరాబాద్,డిసెంబర్5 :పెయింటర్ నుంచి యువ నాయకుడిగా ఎదిగి.. సీఎం కేసీఆర్‌ను ఢీ కొట్టి తన రాజకీయ ప్రయాణానికి సుస్థిర బాటలు వేసుకున్న రేవంత్ దూకుడు రాజకీయాలను ఔపోసన పట్టారు. రేవంత్ రెడ్డికి తొలుత ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. ఆయన కింది స్థాయి నుంచి రాజకీయ నేతగా ఎదిగారు. మొదట జడ్పీటీసీ ఇండిపెండెంట్ గా గెలిచారు. అప్పట్లో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీలను ఎదుర్కొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిడ్జిల్ నుంచి 2007లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఈ గెలుపుతో పార్టీలన్నీ ఒక్కసారిగా రేవంత్ వైపు చూసేలా చేశాయి. అక్కడే ఆయన నాయకత్వం బయటపడింది. తర్వాత ఎమ్మెల్సీగా గెలిచారు. అప్పటికే అధికారంలో ఉన్న కాంగ్రెస్.. పార్టీలో జాయిన్ కావాలని ఆహ్వానించినా.. దివంగత సీఎం ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న అభిమానంతో టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ అభ్యర్థులు రావులపల్లి గుర్నాథ్ రెడ్డి పై విజయం సాధించారు. ఆ విజయం ఆయన చరిష్మాను మరింతగా పెంచింది. తెలంగాణ ఏర్పడ్డాక జరిగిన 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున మరోసారి బరిలోకి దిగి ఆయన ఘన విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ అధికారం చేపట్టింది. అప్పటి నుంచి అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతూ ఉండేవారు. 2014 – 2017 మధ్య టీడీఎల్పీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. 2017 అక్టోబర్‌లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. 3 ఏళ్ల అనధికాలంలోనే ఎవ్వరికీ దక్కని హోదాతో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. అనంతరం 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి

ఓడిపోయారు. 2019 మే లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అనంతరం రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జూన్ 26, 2021లో కాంగ్రెస్ పార్టీ నియమించింది. 2021 జులై 7న అప్పటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి కేసీఆర్ పాలనపై వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఆయన్ని ఓడించడం కోసం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డారు. ఇక తెలుగుదేశంలో ఉండగా శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయడానికి నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు లంచం ఇవ్వజూపిన కేసులో మే 31 2015న, రేవంత్ రెడ్డిపై స్టింగ్ ఆపరేషన్ చేసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అరెస్టు చేసింది. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదయ్యింది. రేవంత్‌తో పాటు మరో ఇద్దరు – బిషప్ సెబాస్టియన్ హ్యారీ, ఉదయ్ సింహాలను అరెస్ట్ చేసింది. వీరిని చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలించింది. జూన్ 30న వీరికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. 2015 జులై 1న రేవంత్ రెడ్డి విడుదలయ్యారు. ఈ కేసు తాలూకు చేదు అనుభవాలు ఇప్పటికీ రేవంత్‌ని వెంటాడుతున్నాయి. ఏదేమైనా రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇప్పుడు కాంగ్రెస్ ముందు ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఉన్నాయి. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవల్సి ఉంటుంది.

# పశ్చిమ రంగారెడ్డికి మరో ఛాన్స్....!

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రానికి అధిపతి కాబోతున్నారు ఆయనే మన రేవంత్ రెడ్డి .... పశ్చిమ రంగారెడ్డి జిల్లా నుంచి రెండవ ముఖ్యమంత్రిగా చరిత్రపుటల్లో నిలిచిపోనున్నారు. అప్పట్లో మర్రి చెన్నారెడ్డి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు ప్రజలకు ఎనలేని సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మర్పల్లి మండలం లోని సిరిపురం గ్రామంలో జన్మించి రాజకీయ ఉద్దండుగా ఎదిగారు ఆయన హయంలోని పశ్చిమ రంగారెడ్డి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అంతేకాకుండా భారత దేశ చరిత్రలో మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామం మైలురాయిగా మిగిలింది. ఇక్కడ పుట్టిన మర్రి చెన్నారెడ్డి గవర్నర్ గా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కొత్త చరిత్ర సృష్టించారు అప్పట్లో స్వతంత్ర సమరయోధుడుగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నాంది పలికాడు. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అతి చిన్న వయసులోనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మరో ముఖ్య మంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నాడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నారు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ముఖ్యమంత్రి కావడం విశేషం. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈనెల 7న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు ఏఐసీసీ సీఎల్పీ లీడర్ గా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఎంపిక చేస్తూ ప్రకటన చేసింది తెలంగాణ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జనగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలిచింది మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈనెల 7న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు వాస్తవంగా ఈనెల నాలుగున టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయవలసి ఉంది ఈ కార్యక్రమానికి గవర్నర్ కార్యాలయం అన్ని ఏర్పాట్లు చేసిన చివరి క్షణంలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుల లొల్లి కారణంగా వాయిదా పడింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనే విషయమై హస్తినాలో హై డ్రామా జరిగింది అనంతరం ఎట్ట కేకులకు మంగళవారం ఏఐసిసి టిపిసిసి అధ్యక్షున్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటిస్తూ ప్రకటన చేశారు దీంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై హైడ్రామాకు తెరపడింది అంతేకాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సముచిత స్థానం దక్కింది ఉమ్మడి రంగారెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకుల ఆనందానికి అంతులేకుండా పోయింది గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమ రంగారెడ్డి జిల్లాను కొంతమేరకు అభివృద్ధి చేయగా అనేక సమస్యలు ఇంకా మిగిలిపోయి ఉన్నాయి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఉమ్మడి రంగారెడ్డి నుంచి మరోసారి ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశం ఉన్న కారణంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు. ఏది ఏమైనా దశాబ్ద కాలంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు రెండుసార్లు ముఖ్యమంత్రి పదవులు దక్కడం కోసం మెరుపు.... ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తారని అందరం ఆశిద్దాం....

# డిజిటలైజేషన్ దిశగా టీఎస్ఆర్టీసీ

(మొదటి పేజి (తరువాయి)

పై మొగ్గు చూపి వాటి సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందుకు నల్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సంస్థ ఓ ఒప్పందం చేసుకుంది.హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఈఆర్పీ సేవల్ని లాంఛనంగా ప్రారంభించారు.

"సంస్థ సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నాం. పది నెలల వ్యవధి రికార్డు సమయంలో సంస్థ ఈఆర్పీ ప్రాజెక్టును అమలులోకి తెచ్చాం. %జ×ూ% ప్రాజెక్ట్ సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు దోహదపడుతోంది. కేంద్రీకృత సమగ్రమైన డేటా లభ్యత, భద్రతతో పాటు మానవశక్తి వినియోగాన్ని అందిస్తుంది.అంతేకాకుండా ఆపరేషన్లపై కేంద్రీకృతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలన్నింటినీ ఈఆర్‌పీ ఏకీకృతం చేస్తోంది. ఈ సేవల్ని వినియోగించుకోవడంలో దేశంలోని ఆర్టీసీల్లో టీఎస్ ఆర్టీసీ మొదటిది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నెట్ వర్క్‌ను అప్ గ్రేడ్ చేశాం అని సంస్థ వీసీ అండ్ ఎండీ వి.సి.సజ్జనర్ అన్నారు.

# తప్పెట కళాకారుల సమస్యల పరిష్కారం కోసం మీ బిడ్డలా నేనున్నాను

## ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 5. జనవాహిని న్యూస్.

స్థానిక నంద్యాల పట్టణంలోని ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో డా.వైఎస్సార్ కళ్యాణమండపంలో ఆది అరుందతీ తప్పెట కళాకారుల అభినందన కార్యక్రమం బాయికాటి ప్రహల్లాద్ అధ్యక్ష్యతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిరెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ డా.నౌమాన్, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి హాజరయ్యారు. ఆది అరుందతీ తప్పెట కళాకారులకు భవనానికి స్థలం కేటాయించిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. తప్పెటక కళాకారులకు శిల్పాకుటుంబంతో అనుభందం మరచిపోలేదని, శిల్పాకుటుంబం మీకుటుంబమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ తప్పెట కళాకారులతో మనిషికి విడదీయలని అనుభందం ఉందని, శుభమైనా, అశుభ కార్యక్రమమైనా తప్పెట కళాకారులు లేనిది జరగదని తెలిపారు. తప్పెట కళాకారులు ఏకతాటిపైకి ఒక వేదికపై కిరావడం సంతోషంగా ఉందన్నారు. వృత్తిని కాపాడే బాధ్యత ప్రభుత్వంపైన ఉందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కళాకారులకు 3వేల పెన్షన్ ఇవ్వడం జరగుతున్నదన్నారు. అర్హులైన ప్రతివారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చిన్నసహాయాన్ని గుర్తుంచుకొనే మంచి మనస్థత్వం ఉన్న తప్పెటకళాకారులను అభినందిస్తున్నామన్నారు.

నాడు శిల్పామో హన్రెడ్డి తప్పెట కళాకారులకు తప్పెట్లను ఇచ్చారని గుర్తుచేశారు. భవిషత్తులో తప్పెట కళాకారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషిచేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆది అరుందతి తప్పెటక ళాకారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిఎంకె ఎంపి సెంథిల్ విపరీత వ్యాఖ్యలు

గోమూత్ర రాష్ట్రాలు అంటూ ఉత్తరాదిపై విమర్శలు

న్యూఢిల్లీ,డిసెంబర్5 ద్రవిడ మున్నేట్ర కళగం ఎంపీ డీఎన్‌వీ సెంథిల్ కుమార్ లోక్‌సభలో మంగళవారంనాడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు హిందీ భాషా రాష్ట్రాలను 'గోమూత్ర' రాష్ట్రాలుగా అభివర్ణించారు. ఆ రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తుందని, దక్షిణాది రాష్ట్రాల్లోకాషాయ పార్టీకి గెలుపు ఉండదని అన్నారు. తమిళనాడులోని ధర్మపురి లోక్‌సభ నియోజకవర్గానికి సెంథిల్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభలో జమ్మూ కశ్మీర్ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందీ భాష మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాలను గోమూత్ర రాష్ట్రాలుగా అభివర్ణించారు.

ఈ రాష్ట్రాల్లోనే బీజేపీ విజయం సాధిస్తుంటుందన్నారు. హిందీ భాషా రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అయితే సెంథిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి మీనాక్షి లేఖ ఖండించారు. ఎంపీ వ్యాఖ్యలు సమానత ధర్మాన్ని అవమానించడమేనని చెప్పారు. త్వరలోనే డీఎంకేకు గోమూత్రం వల్ల లాభాలు ఏంటో తెలుస్తాయన్నారు. దేశ ప్రజలు ఇలాంటి ద్వేషుల్ని సహించరని, తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాగా, గోమూత్ర రాష్ట్రాలంటూ డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ కుమార్ రంజన్‌ను మీడియా ప్రశ్నించినప్పుడు, అది వారి వ్యక్తిగత అభిప్రాయమన్నారు. పార్లమెంటులో ఎవరైనా వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పినప్పుడు దాంతో తమకు సంబంధం ఉండదన్నారు. తాము గోమాతను గౌరవిస్తామని చెప్పారు.

# మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్
అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్5: మిచౌంగ్ తుఫాను తీరం దాటి ముంచుకొస్తున్న తరుణంలో.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా.. మంగళ, బుధవారాల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే వీలుందని.. జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగామ, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడించింది. నేపథ్యంలోనే.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రెండు జిల్లాలకు ఒక్కోటి చొప్పున ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపాలని పేర్కొంది. మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నాం. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా భారీ ఆయా జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. నీటిపారుదల, విపత్తు నిర్వహణ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# ఢిల్లీకి రేవంత్‌రెడ్డి

## కాసేపట్లో సీఎం పేరుపై అధికారిక ప్రకటన?



హైదరాబాద్/ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న హస్తిన చర్చలు మరింత హీటెక్కిస్తున్నాయి. అధిష్టానం పిలుపుతో మంగళవారం సాయంత్రం హుటాహుటిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఢిల్లీ బయల్దేరారు.కాసేపట్లో ఏఐసీసీ కార్యాలయంలో కేసీ వేణుగోపాల్ మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ జరిగిన సీఎల్పీ భేటీలో సీఎల్పీ నేత ఎవరనే దానిపై కసరత్తులు జరగ్గా.. మంగళవారం ఢిల్లీ వేదికగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏఐసీసీ పెద్దలతో తెలంగాణ ఎన్నికల పరిశీలకుడు డీకే శివకుమార్ ఇవాళంతా చర్చలు జరిపారు. ఆపై సాయంత్రం ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ ఇంట్లో కీలక భేటీ జరిగింది. డీకేఎస్, తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రేలతో పాటు తెలంగాణ సీనియర్ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు ఈ భేటీలో పాల్గొన్నారు. ఆ వెంటనే హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు ఉన్న ఎల్లా హోటల్ నుంచి రేవంత్ ఢిల్లీకి బయల్దేరడం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# బియ్యంలో నాణ్యతపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం

భూమన కరుణాకరరెడ్డి



తిరుమల,డిసెంబర్5 వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో భక్తులకు వడ్డించిన అన్నప్రసాదంలో నాణ్యత లోపంపై టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భక్తులు అన్నప్రసాదం బాగోలేదని చెప్పిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. బియ్యంలో నాణ్యత లోపంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్నప్రసాదం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి ఘటన జరగలేదన్నారు.

అదే సమయంలో మరో 700 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని, ఆ భక్తులకులేని ఇబ్బంది మిగిలిన భక్తులకు ఎందుకు ఎదురైందో తెలియడంలేదన్నారు. ఇతర భక్తులను కొంత మంది భక్తులు రెచ్చగొట్టడం.. అక్కడ పని చేసే సిబ్బంది తాగుబోతులని ఆరోపించడం బాధాకరమని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. కాగా తిరుమల వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో భక్తులు నిరసన తెలిపారు. భక్తులకు వడ్డించిన అన్నం బాగోలేదంటూ సిబ్బందిపై మండిపడ్డారు. ఇలాంటి అన్నం పెడతారా? అంటూ నిలదీశారు. అయితే ఈ ఒక్కసారికి క్షమించి వదిలేయమని టీటీడీ సిబ్బంది భక్తులను కోరారు. ఉన్నతాధికారులు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో సిబ్బంది భక్తులకు సర్దిచెప్పి పంపిం చేశారు.

# దెబ్బతిన్న పంట రైతులను తక్షణమే ఆదుకోవాలి

ఎన్టీఆర్ జిల్లా,డిసెంబర్5 మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ మంత్రి దేవినేని ఉమా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పంటలు నీట మునిగి, గాలులకు నేలవాలి రైతుల పూర్తిగా నష్టపోయారన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టాలన్న ఉద్దేశంతో కష్టపడే రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని తెలిపారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఉదారంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తూరు తాడేపల్లిలో 2 వేల ఎకరాల వరకు పంట దెబ్బతిన్నదని.. అధికార యంత్రాంగం దెబ్బతిన్న పంటలను, రైతుల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతును ఆదుకోవాలన్నారు. ఎకరానికి 30 నుండి 35 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి.. చేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బ తినడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఇంజన్లతో నీరు పెట్టిన రైతులకు ఎకరానికి ఐదు నుంచి పదివేల రూపాయలు అదనపు ఖర్చు అయిందని దేవినేని ఉమా వెల్లడించారు.

# సిఈసికి ఫిర్యాదు చేయనున్న చంద్రబాబునాయుడు

అమరావతి,డిసెంబర్5 టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 7న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏపీలో ఓట్ల అక్రమాలపై సీఈసీకి ఫిర్యాదు చేయనున్నారు. ఈ నెల 10న కేంద్ర ఎన్నికల కమిషన్ చెందిన బృందం రాష్ట్రానికి రానుంది. రాష్ట్రానికి వచ్చే ముందే ఢిల్లీ వెళ్లి సీఈసీని కలవాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఈనెల 7న(గురువారం) ఢిల్లీకి చంద్రబాబు పయనం కానున్నారు.

# ఎపి రాష్ట్రానికి ఒకేఒక విలన్ జగన్ : కాలవ శ్రీనివాసులు



అనంతపురం,డిసెంబర్5 మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో బలహీన వర్గాలు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బలహీన వర్గాల మాన, ధనః, ప్రాణాలకు విలువ లేదన్నారు. సినిమాలో విలన్ పాత్రని వైసీపీ మనుషులు పోషిస్తున్నారని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్ అని అన్నారు. బీసీలను 74 మందిని హతమార్చిన ప్రభుత్వం ఇది అని విరుచుకుపడ్డారు. రిజర్వేషన్‌లను తగ్గించడం, దళిత పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం ఇది అని.. చంపిన వాళ్ళే సానుభూతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కుహనా మేధావులు అంత ప్రజల ముందుకు వస్తున్న మేరుగ నాగార్జున లాంటి వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నలుగురు రెడ్ల చేతిలో రాష్ట్రం ప్రభుత్వం ఉందన్నారు. ఒకరికి ఉద్యోగం కానీ, కాంట్రాక్ట్ రావాలంటే ఎవరో ఒక రెడ్డి చెప్పాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని రెడ్లకు పాదాక్రాంతం చేసిన వీరా మాట్లాడేద అని అన్నారు. “బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులారా మీకు ఆత్మాభిమానం లేదా? వైసీపీ ది బస్సు యాత్ర కాదు దగాకోరుల దండయాత్ర, దండగమారి యాత్ర. ఈ వైసీపీ నయవంచలకు బుద్ధి చెప్పండి. రాయదుర్గంలో సామాజిక బస్సు యాత్ర తుస్సు మనడం ఖాయం” అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## ఏపి ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

అమరావతి,డిసెంబర్5 ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజు నియంత్రణ మండలి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేసిన ప్రక్రియను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలల ఖర్చులలో భాగంగా కమిషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమిషన్ చట్ట ప్రకారంగా తిరిగి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, రెగ్యులేటరీ కమిషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు వినిపించారు.

# ఆర్టీసీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

## ఒకే గొడుకు కింద్దకు అన్ని సేవలు

## నల్సాఫ్ట్ సంస్థతో ఆర్టీసీ ఒప్పందం




హైదరాబాద్,డిసెంబర్5 ప్రయాణీకులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు గాను టీఎస్ఆర్‌టీసీ తాజాగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతమున్న అత్యాధునిక సాంకేతికను వినియోగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ ప్రాజెక్ట్ అమలుతో ఆధునికీకరణ వైపు దిశగా ముందడుగు వేసింది. డిజిటలైజేషన్ ఆవశ్యకతను గుర్తించి, ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యుషన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

అందుకు నల్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ బస్ భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి.. టీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్‌టీసీ సంస్థ సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు పది నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్టుని అమల్లోకి తెచ్చాం. సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు సీఐఎస్ ప్రాజెక్ట్ దోహదపడుతోంది. అలాగే.. కేంద్రీకృత సమగ్ర డేటా లభ్యత, భద్రతతో పాటు మానవశక్తి వినియోగాన్ని అందిస్తుంది. అంతేకాదు.. ఆపరేషన్లపై కేంద్రీకృతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో.. రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాలన్నింటినీ ఈఆర్‌పీ ఏకీకృతం చేస్తోంది. ఈ సేవల్ని వినియోగించుకోవడంలో దేశంలోని ఆర్టీసీల్లో టీఎస్ఆర్టీసీ మొదటిది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేశామని చెప్పుకొచ్చారు. నల్సాఫ్ట్ సీఈఓ నల్లూరి వెంకట్ మాట్లాడుతూ.. మెరుగైన సేవల్ని అందించేందుకు టీఎస్ఆర్టీసీతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. సమష్టి కృషి, అంకితభావంతో పని చేసి.. నిర్దేశించిన కాలానికే పూర్తి చేయగలిగామని చెప్పారు.

ఆధునిక సాంకేతితను అందిపుచ్చుకోవడంలో టీఎస్ఆర్టీసీ ముందంజలో ఉందన్న ఆయన.. ఈ ప్రాజెక్టుని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా.. 9 వేలకు పైగా బస్సులు, 50 వేల మంది ఉద్యోగులు కలిసిన టీఎస్ఆర్టీసీ ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల నడుపుతూ సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తోంది. ఇంత విస్తృత నెట్వర్క్ కలిగి ఉన్న సంస్థ.. తాజా నిర్ణయంతో అన్ని సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చింది.

# కోర్టు ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యా యత్నం

అడ్డుకున్న పోలీసులు

పెద్దపల్లి,డిసెబర్5 కోర్టు ఆవరణలో పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్‌లో ఈ ఘటన జరిగింది. మంగళవారం మేకల పోశం అలియాస్ గ్యాస్ పోశం ఒంటి పై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్యానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. రాజీవ్ నగర్‌కు చెందిన పోశం, అదే కాలనికి చెందిన మహేష్‌కు గత కొంత కాలంగా పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ నెల 3 న మహేష్, పోశంకు గొడవ జరిగింది. దీంతో మహేష్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. అయితే మంగళవారం మున్సిఫ్ కోర్టు ఆవరణలోకి వచ్చిన పోశం తన వెంట ప్లాస్టిక్ బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను తన ఒంటి పై పోసుకున్నాడు. నాకు న్యాయం కావాలి. ఐ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలిస్తూ జేబులో ఉన్న అగ్గిపెట్టెను తీసే ప్రయత్నం చేయగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ పురుషోత్తం, వన్ టౌన్ కోర్ట్ కానిస్టేబుల్ అభి, కోర్ట్ హోమ్ గార్డు నాగేశ్వర్ రావు సమయస్ఫూర్తితో వ్యహరించి పోశంను కాపాడారు. వెంటనే అక్కడే ఉన్న న్యాయవాదులు, పోలీసులు హుటాహుటిన ప్రైవేట్ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# ఇండియా కూటమిలో విభేదాలు..!

న్యూఢిల్లీ,డిసెంబర్5 వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పాటైన ‘ఇండియా’ కూటమిలో విభేదాలు మొదలైనట్లు తెలుస్తోంది. కూటమి తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ రేపు (డిసెంబర్ 6న) సమావేశానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే అనూహ్యంగా ఆ మీటింగ్ వాయిదా పడింది. ఈ సమావేశానికి కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు కీలక నేతలు దుమ్మా కొట్టే యోచనలో ఉన్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. మీటింగ్ వాయిదా పడటం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. కాగా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కూటమి తదుపరి కార్యాచరణపై చర్చిచేందుకు కాంగ్రెస్ పార్టీ సమావేశానికి పిలుపునిచ్చింది. డిసెంబర్ 6వ తేదీన ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఆ మీటింగ్ గురించి తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తెలిపారు.

దీదీ బాటలోనే మిగితా కూటమి నేతలు కూడా ఉన్నారు. సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ కూడా ఇండియా కూటమి భేటీకి దుమ్మా కొట్టనున్నారు. ఆ ఇద్దరూ తమ ప్రతినిధుల్ని భేటీకి పంపనున్నట్లు తెలుస్తోంది. బుధవారం జరిగే ఇండియా బ్లాక్ భేటీకి వెళ్లే ఆలోచనలో అఖిలేశ్ లేరని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరీ తెలిపారు. ఈ నేపథ్యంలోనే రేపు ఢిల్లీలో జరగాల్సిన కూటమి సమావేశం వాయిదా పడినట్లు తెలుస్తో

# కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

కారు లోయలో పడి ఏడుగురు దుర్మరణం

శ్రీనగర్,డిసెంబర్5 : జమ్మూ కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లా శ్రీనగర్-లెహ్ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. జోజిలా పాస్ వద్ద కారు లోయలో పడి ఏడుగురు టూరిస్టులు దుర్మరణం పాల్యయారు. సమాచారం తెలిసిన వెంటనే సోనామార్గ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ంఘటన వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో కారులో ఏడుగురు టూరిస్టులు, డ్రైవర్ ఉన్నారు. రోడ్డుపై దట్టమైన మంచు ఉండటంతో కారు స్కిడ్ అయి లోయలోకి పడినట్టు చెబుతున్నారు. మృతులంతా కేరళకు చెందిన వారిగా తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను అజాద్ అహ్మద్ అవాన్‌గా గుర్తించారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో స్కిమ్స్‌కు తరలిస్తున్నారు. గత నెలలో కూడా జమ్మూకశ్మీర్‌లోని దోడా సమీపంలో ఒక బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం పాలయ్యారు.

## తుపాను దృష్ట్యా రానున్న మూడు రోజులు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే



భువనగిరి /మంగళవారం 5/
మంగళవారం నాడు ఆయన తహశీలుదార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుపాను కారణంగా వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలపై పలు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలని, పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని వారిని అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని, చెరువుల వద్ద పరిస్థితులను పరిశీలిస్తుండాలని, గండ్లు పడే చోట్లను గుర్తించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కల్వర్టులు, రోడ్లపై, బ్రిడ్జిలపై నీరు ప్రవహించే చోట్ల రాకపోకలకు అనుమతించవద్దని, పోలీసుల సమన్వయంతో బ్యారికేడింగ్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో, మున్సిపాలిటీ వార్డులలో ఇండ్ల మధ్య నీరు నిలిచి పోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మూసీ పరివాహక మండలాలైన బీబీనగర్, భువనగిరి, వలిగొండ, పోచంపల్లి, రాజంపేట పరిధిలోని గ్రామాలలో క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం, నష్టం కలుగకుండా చూసుకోవాలని, అధికారులెవరూ వారి హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని, తమ తమ టీములతో 24 గంటల నిఘా ఉంచాలని ఆదేశించారు. వర్షాల కారణంగా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ శానిటేషన్ పనులను గ్రామాలలో, మున్సిపాలిటీలలో నిర్వహించాలని సూచించారు. రెవిన్యూ, పంచాయితీ, మున్సిపాలిటీ, పోలీసు, నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో ఎలాంటి నష్టం జరుగకుండా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రతి మూడు గంటలకు ఒక సారి నివేదికలు పంపాలని ఆదేశించారు.టెలికాన్ఫరెన్సులో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఫైబర్ నెట్ స్కాంలో మరో కీలక పరిణామం.. డీఆర్ఐ కొరడా



విజయవాడ: ఏపీ ఫైబర్ నెట్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. టెరాసాఫ్ట్ కేసులో డీఆర్ఐ కొరడా ఝుళిపించింది. ఫైబర్ నెట్ కుంభకోణంలో పన్ను ఎగ్గొట్టిన వారిపై ఏపీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ చర్యలు తీసుకుంది.
ఫైబర్ నెట్ స్కాంలో పన్ను ఎగ్గొట్టినందుకు ఫాస్ట్‌లేన్ టెక్నాలజీస్‌కు రూ.34 కోట్ల పెనాల్టీ విధించింది.కొన్నవారి నుంచి %+ు%ని సేకరించి ప్రభుత్వానికి అమ్మకం దారు చెల్లించాల్సి ఉంది. %+ు% నిబంధనలను ఫాస్ట్‌లైన్ టెక్నాలజీస్ తుంగలో తొక్కింది. ఆధారాలను పరిశీలిస్తే రూ.10.81 కోట్ల పన్ను ఎగ్గొట్టినట్టు గుర్తించారు. ఈ డబ్బును హవాలా మార్గంలో తరలించినట్టు ఆధారాలు ఉండగా, ఫాస్ట్‌లేన్ టెక్నాలజీస్ వెనక ఉన్నది టెరాసాఫ్ట్ కంపెనీగా గుర్తించారు. ఏపీ ఫైబర్‌నెట్ నిధులను పక్కదారి పట్టించింది కూడా ఈ కంపెనీలే కాగా, విచారణలో ఫాస్ట్‌లేన్ మాజీ ఎండీ విప్లవ్‌కుమార్ పన్ను ఎగ్గొట్టినట్టు ఒప్పుకున్నారు. నిధులన్నీ డొల్ల కంపెనీల ద్వారా రూటు మార్చినట్టు అంగీకరించారుఈ కేసులో ప్రధాన నిందితుడిగా వేమూరి హరిప్రసాద్‌ని(చంద్రబాబు సన్నిహితుడు) గుర్తించారు. టెరాసాఫ్ట్ ఎండీ తుమ్మల గోపిచంద్ విజ్ఞప్తి మేరకే పాస్ట్‌లేన్‌ను ఏర్పాటు చేసినట్టు విప్లవ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఇంగ్రామ్ ఆశ్రయించింది. ఫాస్ట్‌లేన్ దివాళా తీసినట్టు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు ఇంగ్రామ్ తెలిపింది.సెప్టెంబర్ 2020 నుంచి ఫాస్ట్‌లేన్ కార్యకలపాలు నిలిపివేసింది. ఎలాంటి కార్యకలపాలు చూపించకపోవడంతో ఫాస్ట్‌లేన్ రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ కేసులో వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపిచంద్‌కు ముందస్తు బెయిల్ రాగా, ఇదే కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌ను హైకోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టులో డిసెంబర్ 12న చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణకు రానుంది.

## కొండారెడ్డిపల్లి కాదు.. ఇక మాది సీఎం ఊరు

నాగర్‌కర్నూల్: తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత.. కాంగ్రెస్ శ్రేణుల్లోని ఆయన అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు.హైదరాబాద్‌లోని రేవంత్ ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో తెలంగాణ కొత్త సీఎం ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. అదే సమయంలో రేవంత్ స్వస్థలంలో పండుగ వాతావరణం నెలకొంది.రేవంత్‌రెడ్డి పుట్టింది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో. ఇవాళ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును ప్రకటించాక ఆ ఊరి ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారు. పటేలా.. అంటూ రేవంత్‌ను ఆప్యాయంగా పిలిచే కొందరు మీడియాతో తమ సంతోషం పంచుకున్నారు.

## భూ పోరాట యోధుడు కటకం అంజన్న 43వ, వర్ధంతి

ఘనంగా నివాళులర్పించిన న్యూడెమోక్రసీ నేతలు....



రాజాపేట డిసెంబర్ 5
భూమి భుక్తి దేశ విముక్తి కోసం, దున్నేవానికి భూమి దక్కాలని పీడత ప్రజల కోసం పోరాడి అమరత్వం పొందిన కామ్రేడ్ కటకం అంజన్న త్యాగం వెలకట్టలేనిదని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏ. ఐ. కె. ఎం. ఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవెయ్య అన్నారు.రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో మంగళవారం భూ పోరాట యోధుడు కామ్రేడ్ కటకం అంజన్న 43వ వర్థంతి సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో పీడిత ప్రజల కోసం చివరి వరకు పోరాటం నడిపిన గొప్ప నాయకుడని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాటం చేసిన నాయకుడని కొని ఆడారు కామ్రేడ్ కటకం పోరాటం చూసి ఓర్వలేని భూస్వామ్య పెతం దారి గుండాలు కామ్రేడ్ అంజన్నను కోర్టు వాయిదా మీద నల్లగొండకు వెళుతున్న సందర్భంగా ఒంటరిగా చూసి హతమార్చారని అంజన్నను హతమార్చిన అంత మాత్రాన పోరాటం ఆగుతుందని చూసిన వారి కలలు కలలుగానే మిగిలాయని అన్నారు. కావున అంజన్న అందించిన స్ఫూర్తితో నేటికీ నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వా%శీ% ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద పూలమాలవేసి అరుణ పతాకాన్ని ఎగురవేసి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, టంగుటూరి సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, రఘునాథపురం న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఎర్ర మల్లేష్, నాయకులు బరిగే రాములు, ఉచ్చంతల మల్లేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ రెడ్డి గెలుపు భువనగిరికి మలుపు

- జిట్టా మల్లారెడ్డి



భువనగిరి
భువనగిరి కిలా పై కాంగ్రెస్ జండా ఎగరసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి బొమ్మయిపల్లి మరియు టీచర్స్ కలని వాసులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ జిట్టా మల్ల రెడ్డి గారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భారీగా బాణాసంచార్ పేల్చి డీజే తో డ్యాన్స్ చేసారు ఈ సందర్భంగా జిట్టా మల్ల రెడ్డి మాట్లాడు తు భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు38 సంవత్సరాల త దిది ర్వాత భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీని ఆదరించి అనిల్ కుమార్ రెడ్డి గారిని గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు తొమ్మిదిన్నర సంవత్సరాల నియంత కేసిఆర్ పాలనను తిరస్కరిస్తూ కేసీఆర్ కుటుంబ దోపిడీ ని ఇక భరించలేమని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిర్ణయించాలని ముఖ్యంగా విద్యార్థి యువకులు కేసీఆర్ పాలనలో విసుగిపోయి గొప్ప నిర్ణయం తీసుకున్నారని కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని గద్దెనెక్కి ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసి ఉద్యోగాల కల్పన చేయకుండా పేపర్ లీకేజీల డ్రామా ఆడి ఎంతోమంది విద్యార్థి నిరుద్యోగుల ఉసురుపోసుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పారడం శు భపరిణామమని ముఖ్యంగా భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం హర్షనీయమని భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి విజయానికి నిద్రాహారాలు మాని కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి అనిల్ కుమార్ రెడ్డి గారు కృషి చేస్తారని, చేస్తానన్న పనులు చేయలేదని కేటీఆర్ ను నిలదీసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులపై వలిగొండలో చేసిన వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించుకున్నాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి.నరేష్.మధు.బిక్షపతి. అజయ్.మహేందర్.విష్ణు. అరుణ తదితరులు పాల్గున్నారు

## మాజీ సర్పంచి మృతి పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతాపం



రాజాపేట, డిసెంబర్ 5 రాజపేట మండల కేంద్రము లో మాజి సర్పంచ్ బీజేపీ సీనియర్ నాయకులు బిలకుదురు బాలయ్య మరణించగా మంగళ వారం కుటుంబానికి లిబిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ లి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల అ్యక్షుడు కాయితి బాలరెడ్డి,ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి రగావుల నరేందర్, పాల సొసైటీ చేర్మెన్ గాండ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ 57ఉపకులాల పక్షాన బీర్ల ఐలయ్యకు అభినందనలు

రాష్ట్ర కన్వీనర్ పశుపతి పిల్లుట్ల



రాజాపేట డిసెంబర్ 5 ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బీర్ల ఐలయ్య కి రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత పదవులు నిర్వహించాలని కోరుతూ తన గెలుపు కోసం మద్దతుగా నిలబడిన ఆలేరు నియోజకవర్గం ఎస్సీ ఉపకులాల ప్రజలకు రాష్ట్ర ఉపకులాల కన్వీనర్ పిల్లుట్ల పశుపతి ధన్యవాదాలు తెలిపారు .మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.
ఈ ప్రాంతంలో ఉన్న చింధు కళాకారులు ప్రాచీన సంప్రదాయ కళలను వారి కుటుంబాలకు బాసటగా అభివృద్దిలో తోడుగా ఉండి ఈ ఉపకులాల ప్రభుత్వ పథకాలు అందించెలా కృషి చేస్తారు అని అదేవిధంగా కళా భవనం నియోజకవర్గంలో ఏర్పాటుతో పాటు బుడిగ జంగాలు, బైండ్ల,డెక్కలి, మొచి, తదితర ప్రజల అభ్యున్నతికై అనేక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపొతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల రాజలింగం, కార్యదర్శి మంగేశ్, రాష్ట్ర నాయక లు గడ్డం నాగరాజు, గడ్డం శ్రీనివాస్, వెంకటేశ్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి త్రీ ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమాలలో దివ్యాంగులు పాటలు పాడుతూ, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ-3 ఏరియా జి.ఎం. శ్రీ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు భగవంతుడు ఇచ్చిన వరంలాంటి వాళ్ళని, వారిని చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు.
ఆ తరువాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.
ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివై పి ఎం లు గుర్రం శ్రీహరి, వడ్లకొండ సునీల్ ప్రసాద్, మనో చైతన్య సంస్థ ఇంచార్జి కృష్ణ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బూసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.
-అధికార ప్రతినిధి
ఆర్జీ-3 %ు% ఏ.పి.ఏ

# మిగ్‌జాన్ తుఫాన్ ప్రభావం

## వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు

## బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

## హైదరాబాద్‌లో అక్కడక్కడా చిరుజల్లులు



హైదరాబాద్,డిసెంబర్5 మిగ్‌జాం తుఫాను కోస్తాంధ్ర తీరానికి సమాంతరంగానే కదులుతున్నదని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులో కొంతభాగం సముద్రంలో, మరికొంతభాగం భూమిపై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. తీరానికి అత్యంత దగ్గరగా తీవ్ర తుఫాను కదులుతున్నదని, తుఫాను కేంద్రంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటలుగా గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా తీవ్ర తుఫాను కదులుతున్నదని చెప్పింది. కావలి తీరానికి 40 కిలోమీటర్లు, బాపట్లకు 80 కిలోమీటర్ల దూరంలో తీవ్రతుఫాను కేంద్రీకృతమై ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం తీరప్రాంతంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని ప్రకటించింది.మిగ్‌జాం తుఫానుప్రభావంతో రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఈ జిల్లాల్లో అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నారు. భద్రాచాలం, అశ్వారావుపేట, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డి పల్లి, కల్లూరు, ఆళ్లపల్లి, సత్తుపల్లి, దమ్మపేట, కూసుమంచి, కారేపల్లి మండలాలతోపాటు పాల్వంచ, తిరుమలాయపాలెంలో జోరుగా వర్షం కురుస్తున్నది. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షానికి జేవీఆర్‌ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఇక మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్లగొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, మేడ్చల్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచించింది. ఎత్తయిన ప్రదేశాలు, చెట్ల కింద ఉండొద్దని హెచ్చరించింది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి, ములుగు, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నేడు, రేపు భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇక మంగళవారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, సుచిత్ర, రాయదుర్గం, బహదూర్‌పల్లి, సూరారం, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, మూసాపేట, ప్రగతినగర్, నిజాంపేట్, మేడ్చల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, బోరబండ, అల్లాపూర్, రహమత్‌నగర్, మధురానగర్, సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, మైత్రివనం, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, ఉప్పల్, బీఎన్‌రెడ్డిలో వర్షం కురిసింది.

# తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో కుండపోత

విజయవాడ,డిసెంబర్5: రాష్ట్రంలో మిచౌంగ్ తుపాను ప్రభావంపై అప్రమత్తంగా ఉన్నట్లు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారని అన్నారు. తుపాన్ కారణంగా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అత్యధికంగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నూ వర్షపాతం నమోదు అవుతోంది. 8 జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను పంపారు. బుధవారం సాయంత్రం వరకు వర్షాలు కురుస్తాయని అంటున్నారు. సాయం ఓణ 22 కోట్లు తక్షణ చర్యలు కోసం విడుదల చేశామని సిఎస్ తెలిపారు. లక్ష టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. 4 లక్షల టన్నుల ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకున్నాం. 11 వేల మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారు. అందరికి ఆహారం, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నాం అన్నారు. తుపాను ప్రభావంతో కలిగే నష్టాన్ని వెంటనే అంచనా వేసి కేంద్రానికి పంపిస్తాం అన్నారు. వర్షాలు అధికంగా ఉన్న చోట పాఠశాలలకు సెలవు ప్రకటిం చామని, ఇప్పటివరకు ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెనాలి మండలం ఖాజీపేట, కొలకలూరు లో మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయాధి కారి నున్న వెంకటేశ్వర్లు సందర్శించారు. ప్రత్తిపాడులో పొంగుతున్న ప్రత్తిపాడు–గొట్టిపాడు మధ్యనున్న లోలెవల్ చప్టా వద్ద పోలీసుల పహారా కాసారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా రాకపోకలు నిలిపివేసారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెం ఆర్‌టీసీ బస్సు స్టాండ్ నీటమునిగిపోయింది. తుఫాన్ ప్రభావంతో ఉప్పాడ తీరంలో కోత గురయిన ప్రాంతాలను పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు సందర్శించారు. ఉప్పాడ,మాయపట్నం,సుబ్బంపేటలో బైక్ మీద తిరుగుతూ తుఫాన్ సహాయక చర్యలు పరిశీలించారు. నెల్లూరు జిల్లాలో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. గొలగమూడి,అనికేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి,బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, బాధితులకు దుప్పట్లు, ఆహారం అందజేసారు. కనుపూరు చెరువు ఆయుకట్టను జిల్లా కలెక్టర్ హరి నారాయణ్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఇదిలావుంటే కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం పీతలావ, వర్లగొంది తిప్ప గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిడమర్రు, చిన్న గొల్లపాలెం, పడతడిక, ఇంతేరు సముద్ర తీరం వెంబడి 75 మంది అదనపు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జాషువా తెలిపారు. కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో భారీ వర్షంతో చేతికి అంది వచ్చిన వరిచేలు నేలకు ఒరిగింది. శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఈ తుపాను కారణంగా చేతికి అందకుండా పోయిందని రైతుల ఆవేదన చెందారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భక్తుల భద్రతా దృష్ట్యా తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో వాహన రాకపోకులకు అంతరాయం కలుగుతోంది.



అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు ముందున్న వాహనాలు సరిగా కనపడక ఇబ్బందులకు గురవుతున్నారు. తద్వారా వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంత వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి సాయంత్రం 8 వరకు మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు.వరద బాధితులకు అండగా నిలుస్తూ అవసరమైన ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేపడుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని, ఏ అవసరమొచ్చిన తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. పూలవాని గుంట, గొల్లవాని గుంట ప్రాంతాల్లో వరద బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రాలకు తరలించిన వారితో పాటు అవసరమైన ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలకు రాలేని పరిస్థితి ఉన్నా సరే అలాంటి వారికి ఆహార పానియాలను అందజేయాలని తహశీల్దార్ వెంకట రమణను ఆదేశించారు. బాపట్ల జిల్లా చీరాలలో 10 నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో చీరాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. తీరప్రాంతంలోని 25 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విపత్తును ఎదుర్కొనేందుకు 16 మంది ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని అధికారులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. చీరాల తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో మరో మూడు రైళ్లు రద్దు చేశారు. గూడూరు–రేణిగుంట, రేణిగుంట–గూడూరు, తిరుపతి–పుల్ల రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. హౌరా కన్యాకుమారి రైలు దారి మళ్లించారు. రైళ్ల రాకపోకలపై తుపాను ఎఫెక్ట్ పడింది. హైదరాబాద్ నుంచి దక్షిణాదికి రైళ్లు నిలిచిపోగా, ఉత్తరాది నుంచి వచ్చే వాటికీ బ్రేక్ వేశారు.

ఇప్పటికే 150కిపైగా రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే తెలిపింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని రైల్వే అధికారులకు జీఎం ఆదేశాలు ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో 4000 వేలమంది రైతుల వద్ద నుండి ఆన్‌లైన్‌లో 17,450, ఆఫ్ లైన్‌లో 1504 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. పెద్దాపురం మండలంలో 832 మంది రైతుల వద్ద నుండి ఆన్‌లైన్‌లో 4303, ఆఫ్‌లైన్‌లో 369 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రెండు మండలాల్లో 80 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. తుపాన్ ప్రభావంతో ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు నెల్లూరు జిల్లా సోమశిల జలాశయానికి వరద కొనసాగుతున్నది. తుపాను ప్రభావంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసింది. పశ్చిమ గోదావరి జిల్లాకు రెడ్ ఎలర్ట్, ఏలూరు జిల్లాకు ఆరెంజ్ ఎలర్ట్ ప్రకటన చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

నర్సాపురం, మొగల్తూరు రెండు మండలాల్లో 12 తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు గుర్తించారు. భీమవరం కలెక్టర్ కార్యాలయంలో 'మిచాంగ్' తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవస సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 08816 299219...ఏర్పాటు అయ్యింది. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. జిల్లాలో 1. 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. బాపట్ల, కోనసమీా, తూర్పుగోదావరి, కాకినాడ, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, పశ్చిమగోదావరి జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం చేసారు. పలు జిల్లాల్లో తుపాను ప్రభావంతో భారీ వర్షపాతం నమోదు అయ్యింది. కోనసీమలో86, క్రిష్నా జిల్లాలో 55, బాపట్ల జిల్లాలో 64, నెల్లూరు జిల్లాలో 55, చిత్తూరు జిల్లాలో 93 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు. 10 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యింది. తిరుపతి జిల్లా కోటలో అత్యధికంగా 388 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో సున్నపువాగులో చిక్కుకున్న బండారు పల్లెకు చెందిన శివ, వెంకటేష్ లను రక్షించారు.

# సీఎం అభ్యర్థిగా ఎవరి పేరు ప్రకటించినా నాకు ఓకే: ఉత్తమ్



ఢిల్లీ: తెలంగాణ సీఎం అభ్యర్థిగా ఎవరి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించినా తనకు ఆమోదమేనని ఆ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఢిల్లీ వెళ్లిన ఆయన.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయ్యారు. సీఎం అభ్యర్థి ఎంపిక సహా మంత్రివర్గ కూర్పుపై ఇంకా స్పష్టత రాని నేపథ్యంలో డీకేతో ఉత్తమ్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.డీకే శివకుమార్‌తో సమావేశం అనంతర ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థిని ఏఐసీసీ అధ్యక్షుడు ఖరారు చేస్తారని చెప్పారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగానూ గెలుపొందిన నేపథ్యంలో ఎంపీ పదవికి తాను రాజీనామా చేస్తానన్నారు. అది ఎప్పుడనేది త్వరలో నిర్ణయించి వెల్లడిస్తానని చెప్పారు.

# ఢిల్లీ నివాసం ఖాళీకి కెసిఆర్ ఆదేశాలు

## ప్రగతిభవన్ నుంచి ఖాళీ చేస్తున్న అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి10 :ప్రగతి భవన్ ను ఖాళీ చేస్తున్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీలోని అధికారిక నివాసాన్ని కూడా ఖాళీ చేస్తున్నారు. ముఖ్యమంత్రులకు ఢిల్లీలో ఓ అధికారిక నివాసం కేటాయిస్తారు. ఎంపీగా ఉన్నప్పుడు కేటాయించిన ఇంటినే.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా కొనసాగిస్తున్?రు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా కూడా రాజీనామా చేసినందున ఆ ఇంటిని పార్లమెంట్ కు అప్పగించాల్సి ఉంది. ఢ ిల్లీకి ఎప్పుడు వెళ్లినా తుగ్లక్ రోడ్డులోని ఇంట్లో కేసీఆర్ ఉంటారు. ఎంపీగా ఓడిపోయిన తర్వాత కవిత కూడా ఢిల్లీ ఎప్పుడు వెళ్లినా ఆ ఇంట్లోనే ఉంటారు. రెండు దశాబ్దాలుగా దేశ రాజధాని ఢిల్లీలో కేసీఆర్ అధికారిక నివాసంగా ఉంది. 2004 నుండి ఢిల్లీలోని తుగ్లక్ రోడ్‌లోని ఇల్లు అప్పట్లో కేసీఆర్ ఎంపీగా ఉన్నప్పటి నుండి అధికారిక నివాసంగా ఉంది. ఆ తర్వాత సీఎంగా ఉన్న సమయంలో ఆ ఇంటిని అధికారిక నివాసంగా ఎంచుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది.రాష్ట్రంలో గెలిచిన తర్వాత కేసీఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. సీఎం హోదాలో హస్తినకు వచ్చినప్పుడల్లార ఇదే ఇంట్లోనే ఉండేవారు. అధికారం కోల్పోయిన ఏ ప్రజాప్రతినిధి అయినా తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయడానికి ఒక నెల సమయం ఉంటుంది. కానీ, కేసీఆర్ ఆదేశాల మేరకు రెండు మూడు రోజుల్లో ఇల్లు పూర్తిగా ఖాళీ చేయనున్నారు. ఆ ఇల్లు ఖాళీగా ఉంటే రెండు దశాబ్దాలుగా ఈ ఇంటితో కేసీఆర్‌కు ఉన్న సంబంధం తెగిపోతుంది. 2004లో టీఆర్ఎస్ తరపున కరీంనగర్ నుంచి ఎంపీగా ఎన్నికై మన్మోహన్‌సింగ్ కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా కేసీఆర్ పనిచేశారు. ఆ సమయంలో కేంద్ర మంత్రి హోదాలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు తుగ్లక్ రోడ్డులోని టైప్ 8 క్వార్టర్‌ను కేటాయించింది. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన కేసీఆర్.. ఉప ఎన్నికల్లో ఎంపీగా గెలిచి అదే సభలో కొనసాగారు. 2009లో మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన అదే నివాసంలో ఉంటున్నారు. 2014లో తెలంగాణ సీఎం అయిన కేసీఆర్.. ముఖ్యమంత్రులకు ఢిల్లీలో అధికారిక నివాసాలను కేటాయిస్తుంది కేంద్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా అదే నివాసాన్ని కేసీఆర్ కు కేటాయించారు.

అదే సమయంలో కేసీఆర్ కూతురు కవిత నిజామాబాద్ ఎంపీగా గెలుపొందారు. ఆమె ఆ నివాసాన్ని తన అధికారిక నివాసంగా కూడా ఎంచుకుంది. ఆ క్వార్టర్ ముఖ్యమంత్రి, ఎంపీ కవితకు అధికారిక నివాసంగా మారింది. 2018లో కేసీఆర్ రెండోసారి సీఎం అయిన తర్వాత అదే నివాసంలో కొనసాగారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండబోతున్న సమయంలో కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారిక భవనాలను ఖాళీ చేయాల్సిందే. ఇప్పటికే పలువురు మంత్రులు, ఓడిపోయిన ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారిక భవనాలను ఖాళీ చేస్తున్నారు. క్యాంపు కార్యాలయాల్లోనే తమ సామాగ్రిని తరలిస్తున్నారు. సీఎం అధికారిక నివాసం ప్రగతి భవన్‌ను కూడా కేసీఆర్ ఖాళీ చేస్తున్నారు.

# సాగర్ జలాలపై 8న జలశక్తి శాఖ సమావేశం

ఇరు రాష్ట్రాల అధికారుల హాజరు కావాలని ఆదేశాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 నాగార్జునసాగర్‌పై ఈ నెల 8న కేంద్రం సమావేశం జరుగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో జరుగనున్న సమావేశానికి నేరుగా హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశించింది. అయితే తొలుత 6న సమావేశం ఉంటుందని లేఖలో చెప్పినప్పటికీ తుఫాను కారణంగా ఈ భేటీని 8కి వాయిదా వేసినట్టు కేంద్ర జలవనరుల శాఖ సమాచారం ఇచ్చింది. ఇదిలావుంటే ఆంధప్రదేశ్ రాష్ట్ర తాగునీటి అవసరాలకు నాగార్జునసాగర్ నుంచి 5 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కృష్ణా బోర్డును ఆ రాష్ట్రం కోరింది. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ రెండు రోజుల క్రితం ఆదేశించిన విధంగా బోర్డు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశానికి ఏర్పాట్లుచేసింది. కమిటీ కన్వీనర్ బోర్డు సభ్యకార్యదర్శి రాయ్‌పురే నేతృత్వంలో సభ్యులైన తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీలతో సమావేశం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. దీనికి ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి మాత్రమే హాజరయ్యారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉండడం, ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఈఎన్సీ హాజరుకానట్లు తెలిసింది. ఏపీ ఈఎన్సీ మాత్రం కమిటీ కన్వీనర్‌కు రాష్ట్ర అవసరాలపై నివేదిక ఇచ్చి వెళ్లినట్లు తెలిసింది. సాగర్ నుంచి తాగునీటిని 5 టీఎంసీలు విడుదల చేయాలని కోరినట్లు సమాచారం. శ్రీశైలం, సాగర్‌లలో నీటి నిల్వలు, భవిష్యత్ అవసరాలపైనా చర్చించినట్లు తెలిసింది. సాగర్ డ్యాం నిర్వహణలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో ఈ నెల 2న కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి జోక్యం చేసుకున్న విషయం తెలిసిందే. సాగర్‌తోపాటు శ్రీశైలం జలాశయం నిర్వహణ, భద్రత పర్యవేక్షణపైనా రెండు రాష్ట్రాలతో చర్చించేందుకు కేంద్రం ఈ నెల 6న దిల్లీలో సమావేశం ఏర్పాటుచేసింది. లేనిది తెలంగాణలో ప్రభుత్వం కొలువుదీరడంపై ఆధారపడి ఉంటుందని నీటిపారుదల వర్గాలు పేర్కొన్నాయి. గత నెలాఖరున సాగర్ డ్యాం నుంచి ఏపీ నీటిని విడుదల చేసుకోవడం, పోలీసులను మోహరించి కొంత భాగం డ్యాంను ఆధీనంలోకి తీసుకోవడంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తిన విషయం తెలిసిందే.

# ప్లీజ్.. మా వాళ్లను సైన్యంలోకి తీసుకోవద్దు: రష్యాను కోరిన నేపాల్

కాఠ్‌మాండూ: తన దేశీయులను సైన్యంలోకి తీసుకోవద్దని రష్యా(%=బంంఖు%)ను నేపాల్ కోరింది. ఇప్పటికే సైన్యంలో విధులు నిర్వర్తిస్తోన్న వారిని తిరిగి తమ దేశానికి పంపివేయాలని అభ్యర్థించింది.నేపాల్ కు చెందిన గూరా?లకు ధైర్యసాహసాలు ఎక్కువంటారు. వారిని పోరాట యోధులుగా పిలుస్తారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నేపాలీ గూరా? యువకులు రెండు పక్షాల తరఫునా పోరాడుతున్నారు. రష్యా ఆర్మీలో సేవలు అందిస్తోన్న ఆరుగురు గూరా?లు మృతి చెందడంతో నేపాల్ నుంచి ఈ అభ్యర్థన వచ్చింది. 'వెంటనే ఆ మృతదేహాలను స్వదేశానికి పంపించాలని మేం రష్యా ప్రభుత్వాన్ని కోరాం. అలాగే వారి కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని అడిగాం' అని విదేశాంగ శాఖ వెల్లడించింది. రష్యా సైన్యంలో పనిచేస్తూ.. ఉక్రెయిన్ చేతిలో బందీగా మారిన నేపాల్ పౌరుడి విడుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. యుద్ధంలో



పాల్గొంటున్న ఏ దేశ సైన్యంలోనూ చేరొద్దని తన పౌరుల్ని కోరింది. నేపాల్ ప్రకటనపై ప్రస్తుతం రష్యా నుంచి ఎలాంటి స్పందనా రాలేదు.రష్యా సైన్యం తరఫున 150–200 మంది నేపాలీలు పోరాడుతున్నట్లు సమాచారం. నెలకు మూడు నుంచి నాలుగు లక్షల నేపాలీ రూపాయల వేతనం, ఏడాది పాటు పోరాడితే రష్యన్ పౌరసత్వం ఇస్తామంటూ అధ్యక్షుడు పుతిన్ ఇచ్చిన హామీ వారిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. పేద హిమాలయ దేశమైన నేపాల్ నుంచి గూరా?లు 200 ఏళ్లుగా బ్రిటిష్, భారత సైన్యాల్లో సేవలందిస్తున్నారు. ఆ మేరకు మూడు దేశాల మధ్య ఒప్పందం ఉంది. అయితే రష్యాతో నేపాల్‌కు అలాంటి ఒప్పందమేమీ లేదు. అయితే స్వదేశంలో తగినన్ని ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతున్న నేపాలీ సర్కారు– విదేశీ అవకాశాలను వెతుక్కోవద్దని యువతకు చెప్పలేకపోతోంది.కొవిడ్ సమయంలో, అనంతర కాలంలో నేపాలీ పర్యాటక రంగం కుదేలైంది. దాంతో యువత విదేశాల్లో ఉపాధి అవకాశాలు వెతుక్కుంటోంది. పశ్చిమాసియా, దక్షిణకొరియా, మలేసియా వంటి దేశాల్లో వారు కూలీలుగా పనిచేస్తున్నారు. మరోపక్క యుద్ధంలో మరణించిన నేపాలీలను ఖననం(వారిది దహనం చేసే సంప్రదాయం) చేస్తున్నారనే వార్తలు, హామీ ఇచ్చిన వేతనాల్లో నాలుగో వంతే చెల్లించడం వంటి కారణాలతో అక్కడి వారిని వెనక్కి తీసుకురావాలంటూ ప్రభుత్వంపై సైనికుల తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకువస్తున్నారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై గురుతర బాధ్యతలు !

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ పార్టీపై గురుతర బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల ముందు లేవనెత్తిన వివిధ సమస్యలను నెమరు వేసుకుని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రధానంగా ఆర్థిక క్రమశిఓణ పాటించాల్సి ఉంది. ఉదార పథకాలను పక్కన పెట్టి బొక్కసం నిండుకునేలా మెల్లగా అడుగులు వేయాలి. అనేక పథకాలను సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఆర్థిక క్రమశిక్షణ సాధ్యం కాదు. ఇందులో ప్రధానంగా ధరణి అక్రమాలను నిరోధించాలి. రైతుబంధును సరళీకరించాలి. చిన్న, చిన్నాకరు రైతులకు మాత్రమే సాయం అందేలా చూడాలి. ఫామ్‌హౌజ్‌ల కోసం కొనుకున్న భూములకు రైతుబంధు అమలు చేయకుండా చూడాలి. కిలో రూపాయి బియ్యంపైనా సమీక్షించాలి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న తెల్లకార్డులను తొలగించాలి. పేదరికంపై హేతుబద్దత ఆధారంగా ముందుకు సాగాలి. డబ్బుల పందేరం చేసే కార్యక్రమం లేదా పథకం ఏదైనా సమీక్షించాల్సిందే. దళితబందు, బిసిబంధు లాంటి డబ్బుల పందేరాన్ని ఆపాలి. ఎస్సీ కార్పోరేషన్ను పునరుద్దరించి దళితులు స్వయంశక్తితో ఎదిగేందుకు వడ్డీరహిత రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. మార్కెట్లో బియ్యం ధరలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో కిలో రూపాయి బియ్యం ఇవ్వడం దోచి పెట్టడమే తప్ప మరోటి కాదు.



అలాగే ఇబ్బడిముబ్బడిగా సలహాదారు లను పెట్టే సంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వీటికి లక్షల్లో జీతాలు తగలేసి, ప్రభుత్వ ఖజానాను దివాళా తీయించడం మానుకోవాలి. ఇకపోతే విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడి సాధించాలి. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పార్లమెంట్ వేదికగా నిలదీయడంలో తెలంగాణ కాంగ్రెస్ ముందుండాలి. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి పెంచలేక పోయాయి. అందువల్ల కేంద్రం నిర్మాణా త్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. పేరుకు అమరావతి అని గెజిట్ చూపుతున్నా జగన్ చేస్తున్న పనులకు సహకారం ఇస్తోంది. అందుకే జగన్ కూడా విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోవడంలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. అందుకు ఇటీవలి సాగర్ జలాల వివాదమే తాజా ఉదాహరణ. ఈ క్రమంలో తెలంగానలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం విజబజన సమస్యలపై గట్టిగా నిలదీయాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయలేదు. విభజన సమస్యల పరిష్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఇకపోతే వివిధ సమస్యలపై ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, కెసిఆర్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించలేదు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేసి..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరి స్తున్నదో నిలదీయాలి. ఇలా చేయడం వల్ల ఎపిలో కూడా కాంగ్రెస్‌కు లబ్ది చేకూరుతుంది. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడలేదు.

మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో తొమ్మిదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోవడం లేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు

పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతులు ఆయనను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా తెలంగాణకు సంబంధించి ఇక్కడి కాంగ్రెస్ గట్టిగా నిలదీయాల్సిందే. బిజెపి నేతలను కూడా నిలదీయాలి. లేకుంటే సమస్యలు సమస్యలుగానే ఉంటాయి.

# మూడు రాష్ట్రాల ఫలితాలతో మోడీలో ఆత్మవిశ్వాసం

**ఇక తనకు తిరుగులేదన్న భావనలో ప్రధాని**

**ప్రధాన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలం**

**ప్రజలకు ప్రతికూలంగా మారిన ఆర్థిక విధానాలు**

న్యూఢిల్లీ,డిసెంబర్5 మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి దాదాపు తొమ్మిన్నరేళ్లు పూర్తి కావస్తోంది. మరోమారు అధికారం తమదే అన్న ధీమాలో ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో అధికారం దక్కడంతో తిరుగలేని నేతగా ఎదిగారు. తెలంగాణలో కూడా ప్రభుత్వం వచ్చే క్రమంలో వేసిన వెనకడుగు, తప్పటడుగుల వల్ల ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం కాస్తా తెలంగాణలో బిజెపి ఎదుగుదలకు బ్రేక్ వేసింది. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో 8 సీట్లు రావడంతోనూ తమకు తిరుగులేదన్న రీతిలో బిజెపి నేతలు ఉన్నారు. ప్రధాని మోడీ కూడా అంతకుమించి ఆత్మవిశ్వాసం తో ఉన్నారు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశవిదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించేవారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగుతున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేం దుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇలాంటి ఆలోచనా ధోరణితో ఉన్న నేత మోడీ. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. తను చేయాలనుకున్నదే చేస్తారు. చెప్పదల్చుకున్నదే చెబుతారు. నోట్లరద్దు బాధలు, జిఎస్టీ వాతలు, పెట్రోదరల బాధలు, గ్యాస్ మంటలు అయనకు పట్టవు గాక పట్టవు. అలాగే దేశ ప్రజల సమసల్యు పెద్దగా పట్టించుకోరు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది. అందుకు ఈ పదేళ్ల కాలమే నిదర్శనం. మరోవైపు ప్రజలు స్వేచ్ఛగా బతికే అవకాశం లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతోంది. మోడీ తాను కోరుకున్న విధంగా తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో కృతకృత్యులు అయ్యారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలినా అది వారి దృష్టిలో పడడం లేదు. పడ్డా అదో సమస్యగా చూడడం లేదు. ఇకపోతే ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. పెట్రో ధరలపై అదుపు లేకుండా పోతోంది. సామాన్యులకు కిరోసిన్, చక్కెర కోటాలు బంద్ చేశారు. పార్టీలో చర్చ అన్నది లేకుండా తక్షణ నిర్ణయాలు తీసుకుని అమలు చేసేలా మోడీ పాలనా వ్యవస్థ సాగుతోంది. మోడీ వచ్చాక బిజెపిలో ఏకవ్యక్తి నిర్ణయాలకు బీజం వేశారు. ప్రధానిగా నరేంద్రమోడీ తాను అనుకున్న విషయాలను ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు వాటిని ప్రజలపై గట్టిగానే రుద్దుతున్నారు. అలా రుద్దుతున్న విషయాలనే తాను సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత లేదా ప్రజల జీవితాల్లో మార్పులు గోచరించాయా లేదా అన్న విషయాలను వదిలేసి, తాము చేసిన నిర్ణయాలను ప్రజలపై రుద్ది ఆనందిస్తున్నారు. పదేళ్ల



యూపిఏ పాలన నుంచి ప్రజలు కోరుకున్న విముక్తి లభించలేదు కదా కొత్త సమస్యలు చుట్టుకున్నాయి. రైతుల సమస్యలపై చిత్తశుద్ది ప్రదర్శించడం లేదు. సరికదా పుట్టుకనుంచి చావువరకూ ఆధార్‌తో అనుసంధానించే పని సాగుతూనే ఉన్నది. ఉన్న చట్టాలను సవరిస్తూ, కొత్త నిబంధనలు తెస్తూ ప్రభుత్వం మొండిగా పోతున్నది. ఆధార్‌లోని ప్రతి వివరం అత్యంత కీలకమై, కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నప్పుడు ముందుగా వాటిని సాధ్యమైనంత ప్రక్షాళించేందుకు ప్రభుత్వం ప్రయత్నించి వుంటే బాగుండేది. మొత్తంగా ఒక్కొక్కటిగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలన్నీ మోడీ ఆలోచనలే తప్ప ఉమ్మడి ఆలోచనలు లేదా ఉమ్మడిగా చర్చించి తీసుకున్న నిర్ణయాలు కావు. రెండుపూటలా తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేఏందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది.

# సమస్యలపై కమ్యూనిస్టుల రాజీలేని పోరు

**ఎపిలో అనేక సందర్భాల్లో రోడ్డెక్కిన ఎర్రజెండాలు - ప్రజల సమస్యలపై దాటవేత ధోరణిలో పాలకులు**

అమరావతి,డిసెంబర్5 తెలంగాణతో పోలిస్తే ఎపిలో కమ్యూనిస్టులు వివిధ సమస్యలపై వీధిపోరాటాలు ఎక్కువగానే చేస్తున్నారు. ఉద్యోగుల ఆందోళనలకు మద్దతు ఇవ్వటం ద్వారా సమస్యను బాగాను హైలెట్ చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అరచేతిలో వైకుంఠం చూపించారు. వాస్తవంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య ప్రజల ఆదాయాలు కుంచించుకు పోతున్నాయి. ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరమవుతు న్నాయి. ఈ సమస్యలను పరిష్కరించటంలో జన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది. అప్పులు చేయడం పంచి పెట్టడం అన్నరీతిలో పాలన సాగుతోంది. దీనిని ఎప్పటికప్పుడు కమ్యూనిస్టులు గట్టిగానే విమర్శిస్తున్నాయి. పోలవరం మొదలు, విశాఖ స్టీలు, కార్మికుల సమస్యలపై ఎపిలో కమ్యూనిస్టులు గట్టిగానే పోరాడుతున్నారు.

ఇదే జగన్ ఆగ్రహానికి కారణమై ఉంటుంది. టిడిపి విమర్శిస్తే ఎదురుదాడి చేయొచ్చు. కానీ ఎర్రజెండాలు కూడా ఇలా చేయడమేంటన్న బాధ ఉండివుంటుంది. అందుకే అమరావతి, విశాఖ స్టీల్, కృష్ణపట్నం తదితర అంశాల్లో పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఆటంకంగా మారుతున్నాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం, విద్యార్థుల పోరాటాలు, మహిళ, దళిత, ఆదివాసీ ఉద్యమాలు, తాజా ఉద్యోగుల ఆందోళన ఇవన్నీ అందులో భాగమే. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ఆందోళనలను నిరంకుశంగా అణచటానికి ప్రయత్నం చేస్తున్నది. నష్టపోతున్న శ్రామికుల పక్షాన కమ్యూనిస్టులు, కార్మిక తదితర ప్రజాతంత్ర సంఘాలు నిలబడి పోరాడుతున్నాయి. ప్రజల మధ్య ఐక్యత కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. వారిని చీల్చి ప్రజా ఉద్యమాలను బలహీన పర్చటానికి పాలక వర్గాలు కుట్ర పన్నుతున్నాయి. అందుకు కులం, మతం, ప్రాంతం లాంటి ఏ ఒక్క అంశాన్ని అధికార పార్టీ వదలటం లేదు.

ఎపి కూడా అదానీ, అంబానీలకు స్థావరంగా మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమైపోయింది. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఎర్రజెండాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని సిపిఎం ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం చేసినా పోరాడలేని అశక్తతలో సిఎం జగన్ ఉన్నారని మండిపడ్డారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి.

నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని వివిఎస్ ఆరోపించారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తున్నా ప్రశ్నించటం లేదు. అందుకే కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే అధికార వైసిపికి కంటగింపుగా వుందన్నారు.

ఆనాడు ఇదే రీతిలో కమ్యూనిస్టులపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ రీతిలోనే ఇప్పుడు జగన్ దాడికి దిగారని విమర్శించారు.

# కాలానుగుణంగా ముందుకు సాగాలి !

తిరుమల,డిసెంబర్5: కాలం ఈశ్వర స్వరూపమని వేదం ఉపదేశించింది. కాలం మహా బలమైంది. ఎంతో విలువైంది కూడా. అలాంటి కాలం తమకు కలిసి రావాలని, అనుకూలంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తారు. ఈ సృష్టిలో ఎవరికీ లేని శక్తి ఒక్క కాలానికి మాత్రమే ఉంది. ఎంతటివారైనా కాలప్రభావానికి తలవంచవలసిందే. ఎవరి అధికారమైనా, అహంకారమైనా, పరాక్రమమైనా కాలం ముందు వ్యర్థమేనని రామాయణంలోని కిష్కింధకాండలో సుగ్రీవుడితో శ్రీరాముడు చెబుతాడు. భారతంలో ధర్మరాజును జూదమాడించింది కాలమే.



పాండవులను అరణ్యవాసం చేయించింది కాలమే. అలాగే శ్రీరాముణ్ని చివరిదశలో సరయూనది పాలు చేసింది కాలమే. శ్రీకృష్ణుణ్ని బోయవాడి బాణానికి బలిచేసింది కూడా కాలమే... అందుకే కాలంతో పోటీపడి ముందుకు సాగాలి. తాత్విక పునాదులపై మొలిచే కవిత్వ పరిభాషలో జీవితాన్ని రహదారితో పోలుస్తారు. ఆ జీవన రహదారిపై ప్రతీ మనిషీ ఒక బాటసారి. మనిషి జీవితానికి రహదారికి చాలా దగ్గరి సంబంధం ఉంది. అసలు మనిషి కోసమే కదా బాట ఏర్పడేది. అందుచేత దాని లక్ష్యం అంతా కూడా మనిషిని గమ్యం చేర్చేందుకే. దారి లేకుండా మనిషి మనుగడ అనూహ్యం. ఇంటి గుమ్మం దాటింది మొదలు మళ్ళీ ఇంటి గడప తొక్కేవరకూ దారేకదా మనిషికి తోడూ నీడా. ఒక మనిషికి జన్మనిచ్చిన వాళ్లు, ఆ మనిషికి పుట్టిన వాళ్లూ అతడితో కొంత కాలం ఉండి వీడిపోతారు. కానీ, జీవితకాలం మనిషితో ఉండేది ఒక్క 'దారి' మాత్రమే. అంతిమ యాత్రలోనూ కడసారి దారి చూపుతుంది. శ్మశానం దాకా సాగనంపుతుంది. అంతిమ సంస్కారాలు ముగించి అందరూ వెళ్ళి పోయినా చితిమంటలారేదాకా అక్కడే నిలిచి ఉండే చివరి ఆత్మీయుడు 'బాట' ఒక్కటే. మనిషి ఎంతదూరం పయనించాలన్నా ప్రతీ బాటా సహకరిస్తుందే గానీ అడ్డు చెప్పదు. జీవితమూ అంతే.

అది అన్ని దిశ, దశల్లోనూ అనేక మార్గాలున్న రహదారి. దానిపై సానుకూల దృక్పథంలో చేసుకునేవాళ్లకు చేసుకున్నంత 'దారి' దొరుకుతుంది. బతుకు బాట కనిపిస్తుంది. అందువల్ల కాలానుగుణంగా మనదారిని మనం నిర్మించుకుంటూ పోవాల్సిందే!

# బాపట్ల తీరానికి అత్యంత దగ్గరగా 'మిగ్‌జాం'

## గంటకు 12కిమీ వేగంతో..

విశాఖపట్నం: తీవ్ర తుపాను మిగ్‌జాం మరికొద్ది గంటల్లో తీరం దాటనుంది. బాపట్ల సమీపంలోకి తుపాను వచ్చినట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారి సునంద తెలిపారు. బాపట్ల తీరానికి అత్యంత దగ్గరగా 'మిగ్‌జాం' కదులుతోందని చెప్పారు. మంగళవారం ఉదయం గంటకు 7కి.మీ వేగంతో కదిలిన తుపాను.. ప్రస్తుతం 12కి.మీ వేగంతో వస్తోందని తెలిపారు. విశాఖలో మీడియాతో సునంద మాట్లాడారు."తుపాను ఉత్తర దిశగా కదులుతూ బాపట్ల వద్ద తీరం దాటుతుంది. తీరం దాటే సమయంలో సముద్రంలో అలలు భారీగా ఎగసిపడతాయి. తుపాను తీరం దాటి భూభాగంపైకి వచ్చాక క్రమంగా బలహీనపడుతుంది. మరో 24 గంటలపాటు రాష్ట్రంలో చాలా చోట్ల వర్షాలు కురుస్తాయి" అని ఆమె తెలిపారు. తుపాను నేపథ్యంలో బాపట్ల, నిజాంపట్నం, మచిలీపట్నంలో 10వ నంబర్ ప్రమాదహెచ్చరిక కొనసాగుతోంది. కాకినాడలో 9, విశాఖ, కళింగపట్నంలో 3వ నంబర్ హెచ్చరిక జారీ చేశారు.



తుపాను ప్రస్తుతం బాపట్లకు 60కి.మీ దూరంలో ఉంది. గంటకు 90-110 కి.మీ వేగంతో గాలులు 'మిగ్‌జాం' ప్రభావంతో బాపట్ల, సూర్యలంక తీరాల్లో వీస్తున్నాయి.

CID సీరియల్ నటుడు

# దినేష్ ఫడ్నిస్ కన్నుమూత



ప్రముఖ సీరియల్ CID నటుడు దినేష్ (Dinesh Phadnis) (57) కన్నుమూశారు. డిసెంబరు 1న గుండెపోటు తో హాస్పిటల్ చేసిన ఆయన వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దినేష్ ఫడ్నిస్ మరణవార్తతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. బాలీవుడ్ సినీ, టీవీ ప్రముఖులు దినేష్ ఫడ్నిస్ మరణం పట్ల సంతాపం తెలుపుతున్నారు. ఇక దినేష్ ఫడ్నిస్ విషయానికి వస్తే.. ఆయనCID సీరియల్లో చేసిన ఫ్రెడరిక్స్ పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రణీత్ అలియాస్ ఫ్రెడ్రిక్స్ పాత్రలో ఆయన చేసిన నటన, కామెడి ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్వించింది. 1988లో మొదలైన CID సీరియల్లో.. దాదాపు 20 ఏళ్ల పాటు నటించాడు దినేష్ ఫడ్నిస్. ఇక ఇండియాలో అత్యంత ఎక్కువ కాలం టెలికాస్ట్ అయినా టెలివిజన్ షోగా రికార్డ్ క్రియేట్ చేసింది సీరియల్.




## బుల్ రంకెలు.. భారీ లాభాలతో ముగిసిన దేశీయ సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ రంకెలేస్తుంది. ఫలితంగా వరుస సెషన్‌లలో భారీ లాభాల్ని మూటగట్టుకుంటుంది. మంగళవారం సాయంత్రం మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ **431** పాయింట్ల లాభంతో **69296** వద్ద నిఫ్టీ **168** పాయింట్ల లాభంతో **20855** వద్ద ముగిసింది.అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎం అండ్ ఎం, టైటాన్ కంపెనీ, మారుతి సుజికీ షేర్లు లాభాల్లో ముగియగా.. ఎల్‌టీఐ మైండ్ ట్రీ, హెచ్‌సీఎల్ టెక్, దివీస్ ల్యాబ్స్, హెచ్‌యూఎల్, ఏథేర్ మోటార్స్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, విప్రో షేర్లు నష్టాల్లో ముగిశాయి.ఇక దేశీయ స్టాక్ మార్కెట్‌లోని బుల్ జోరుకు ఈ వారం కీలకమైన యూఎస్ జాబ్ డేటా విడుదల కంటే ముందే మదుపరులు అప్రమత్తమయ్యారు. అయినప్పటికీ దేశీయ మార్కెట్లు పాజిటీవ్‌గా ట్రేడవ?్వడంతో తాజా గరిష్టాలను తాకింది.

# మార్కెట్లోకి రెడ్ మీ స్మార్ట్ ఫోన్..

## రేపే లాంచ్..!




ఒడ్ మీ స్మార్ట్ ఫోన్?కు సంబంధించి లాంచింగ్ రేపు (డిసెంబర్ 6న) జరగబోతోంది. అందుకోసం పెద్ద ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో రెడ్ మీ 13%జ 4+, 5+% మోడల్‌లను లాంచ్ చేయనున్నారు.ఈ రెండు స్మార్ట్‌ఫోన్‌లు వర్చువల్ ఈవెంట్‌లో ప్రారంభించనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఈవెంట్ ను చూడటానికి రెడ్‌మీ ఇండియా అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో చూడవచ్చు. అంతే కాకుండా.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యక్ష ప్రసార ఈవెంట్‌లను చూడవచ్చు. కాగా.. లైవ్ ఈవెంట్‌కు ముందు రెడ్ మీ ప్రత్యేక క్విజ్ నిర్వహిస్తుంది. అందులో గెలుపొందిన వారికి స్పెషల్ కూపన్‌లను ఇవ్వనున్నారు. భారతీయ వ్యక్తిని పెళ్లి చేసుకునేందుకు.. పాకిస్తాన్ నుంచి వచ్చిన యువతి..ఇక.. ఈ స్మార్ట్ ఫోన్ ధర విషయానికొస్తే.. రెడ్ మీ 13%జ 4+% వేరియంట్‌ను రూ. 10,000 ధర ఉండగా.. 5%+% వేరియంట్ ప్రారంభ ధర రూ. 12 నుండి 15 వేల మధ్య ఉండనుంది.

కానీ.. ధరను కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు. స్పెసిఫికేషన్లు ఎలా ఉన్నాయంటే.. రెడ్ మీ 13%జ 5+% స్మార్ట్‌ఫోన్ 6.74 అంగుళాల పెద్ద డిస్‌ప్లేను కలిగి ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ మూడు కలర్లలో వస్తుంది. ఒకటి తెలుపు, నలుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉండనుంది. ఈ ఫోన్ కు 5000 బ్యాటరీని కలిగి ఉంది.

# వివిధ లార్జ్ క్యాప్ ఫండ్లపై రాబడులు ఇలా..

: ప్రస్తుత పరిస్థితుల్లో స్టాక్ మార్కెట్ ఎక్కువ మందిని ఆకర్షిస్తున్నప్పటికీ.. దీనిపై సరైన అవగాహన లేనివారు ప్రత్యక్షంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది కాదు.

పెట్టుబడికి సంబంధించిన ప్రాథమిక అంశాలను తెలుసుకోవడమే కాకుండా మార్కెట్‌పై సరైన అవగాహన కూడా ఎంతో అవసరం. అందుచేత చాలా మంది ప్రత్యక్షంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం కన్నా మధ్యేమార్గంగా మ్యూచువల్ ఫండ్లను ఆశ్రయిస్తుంటారు. మార్కెట్ నిపుణులు కూడా మొదటగా పెట్టుబడి పెట్టేవారికి మ్యూచువల్ ఫండ్లను సిఫార్సు చేస్తారు.

మ్యూచువల్ ఫండ్లను నిపుణులైన ఫండ్ మేనేజర్లు నిర్వహిస్తారు. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులను కొత్తగా ప్రారంభించేవారు ఈ లార్జ్‌క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చు. లార్జ్-క్యాప్ ఫండ్లు అనేవి పెద్ద మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీల ఈక్విటీ షేర్లలో ఎక్కువ భాగాన్ని పెట్టుబడి పెట్టే ఈక్విటీ ఫండ్ల రకం. ఇతర ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లతో పోల్చినప్పుడు తక్కువ రిస్క్ పోర్ట్‌ఫోలియోను ఈ లార్జ్‌క్యాప్ ఫండ్లు కలిగి ఉంటాయి. సిప్, లంప్సమ్ (ఒకేసారి పెట్టుబడి) రెండు మార్గాలలో దేనిలోనైనా




లార్జ్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చు. 3, 5, 10 సంవత్సరాల్లో 11% కంటే ఎక్కువ రాబడిని అందించే ఫండ్ల జాబితాను కింది పట్టికలో తెలిపాం. 2023 డిసెంబర్ 4 వరకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లను ఇక్కడ చూడండి..

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. ఇవే ఫలితాలు భవిష్యత్‌లోనూ వస్తాయని హామీ లేదు. కాబట్టి ఏదైనా మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెట్టే ముందు సెబీ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించడం చాలా ముఖ్యం.




# కొత్త జట్లు దూసుకొస్తున్నాయ్

క్రికెట్ అనగానే ఒకప్పుడు కొన్ని జట్లే గుర్తొచ్చేవి. ఆ పది జట్లే పెద్ద టోర్నీల్లోనూ ఆడేవి. కెన్యా లాంటి జట్లు కొన్ని మెరుపులు మెరిపించినా ఆ తర్వాత అవి కనిపించకుండాపోయాయి.అందుకే క్రికెట్ అంటే కొన్ని జట్లకే పరిమితం అన్నట్లు చాలా ఏళ్లు నడిచింది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితి పూర్తిగా మారింది. కానీ ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో క్రికెట్ వడివడిగా అడుగులు వేస్తున్న తరుణంలో కొత్త జట్లు దూసుకొస్తున్నాయి. పెద్ద టోర్నీలకు అర్హత సాధిస్తూ ఆకట్టుకుంటున్నాయి. 2024 టీ20 ప్రపంచకప్‌లో 2024) అలాంటి జట్లు రానున్నాయి. ఇప్పటికే నేపాల్, పపువా న్యూగినియా, కెనడా, నమీబియా, ఉగాండా లాంటి చిన్న జట్లు మెగా టోర్నీకి అర్హత సాధించి సత్తా చాటాయి.ఫార్మాట్ వల్లే2024 టీ20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎక్కువ చిన్న జట్లకు అవకాశాన్ని కల్పిస్తోంది. తమ కెరీర్‌లో పెద్ద స్టార్లతో ఆడతామా అని కలలు కన్న చిన్న జట్ల ఆటగాళ్లకు విరాట్ కోహ్లి, వార్నర్ లాంటి యోధులతో కలిసి మైదానాన్ని పంచుకునే అవకాశం కలుగుతోంది. వెస్టిండీస్-అమెరికా వేదికగా జరుగుతున్న 2024 టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశలో 20 జట్లు ఆడే ఛాన్స్ ఉండడంతో ర్యాంకుల్లో తొలి పది స్థానాల్లో ఉన్న జట్లతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతీయ టోర్నీల్లో సత్తా చాటిన జట్లు ముందంజ వేస్తున్నాయి.. దీంతో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి టాప్ జట్లతో తలపడే అవకాశాన్ని చేజిక్కించుకుంటున్నాయి. పెద్ద జట్లపై ఒక్క మ్యాచ్ గెలిచినా అదో పెద్ద సంచలనమే అవుతుంది. ఇటీవల వన్డే ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ సాధించిన విజయాలను అభిమానులు మరిచిపోలేరు. ముఖ్యంగా దక్షిణాఫ్రికా లాంటి బలమైన జట్టుకు షాక్ ఇవ్వడం ఎవరూ ఊహించలేదు. మాల్టా లాంటి చిన్న దేశాలు కూడా క్రికెట్లో తన ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.

## ఐపీఎల్‌కు దూరంగా ఉండు.. అప్పుడే మేటి క్రికెటర్‌గా: ఆసీస్ మాజీ క్రికెటర్ సలహా




మేటి టెస్టు క్రికెటర్‌గా ఎదగాలంటే కామెరాన్ గ్రీన్ కొన్ని త్యాగాలు చేయకతప్పదని ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ కీపర్ బ్రాడ్ హాడిన్ అన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు కొన్నాళ్లు దూరంగా ఉండాలని సూచించాడు.

సంప్రదాయ క్రికెట్‌పై మరింతగా దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోగలడని అభిప్రాయపడ్డాడు.

కాగా ఆసీస్ యువ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను గతేడాది ఐపీఎల్ వేలంలో ఐదుసార్లు చాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఈ పేస్ ఆల్‌రౌండర్ కోసం ఏకంగా.. రికార్డు స్థాయిలో **17. 5** కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

అయితే, ఐపీఎల్-**2023** సీజన్ మొత్తంలో అతడు **16** మ్యాచ్‌లాడి **452** పరుగులు చేయడంతో పాటు ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఐపీఎల్-**2024** వేలానికి ముందు ముంబై ఫ్రాంఛైజీ గ్రీన్‌ను ఆర్సీబీకి ట్రేడ్ చేసింది.

ఈ నేపథ్యంలో బ్రాడ్ హాడిన్.. కామెరాన్ గ్రీన్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "పనిభారాన్ని తగ్గించుకునే క్రమంలో ఫాస్ట్‌బౌలర్లు కమిన్స్, హాజిల్‌వుడ్, స్టార్క్.. ఐపీఎల్‌కు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నవాళ్లే. ఇప్పుడు కామెరాన్ గ్రీన్ కూడా అదే పనిచేస్తే బాగుంటుంది.

పని ఒత్తిడి ఎక్కువగా ఉందనుకుంటే.. అతడు టెస్టు క్రికెట్ కోసం ఐపీఎల్‌ను త్యాగం చేయాల్సి ఉంటుంది" అని ఫాక్స్ క్రికెట్‌తో హాడిన్ వ్యాఖ్యానించాడు. గ్రీన్‌కు ఇంకా చాలా భవిష్యత్తు ఉందని.. ఆస్ట్రేలియా తరఫున మేటి క్రికెటర్‌గా ఎదగాలంటే ఇలాంటివి తప్పవని బ్రాడ్ హాడిన్ అభిప్రాయపడ్డాడు.

ఇదిలా ఉంటే.. భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్‌కప్-**2023**లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య టీమిండియాను ఓడించి ఆరోసారి చాంపియన్‌గా అవతరించింది. ఇక ఈ మ్యాచ్ ఆడిన తుది జట్టులో కామెరాన్ గ్రీన్‌కు స్థానం దక్కలేదు.

## ఇప్పుడిప్పుడే విధిని నమ్ముతున్నా.. ఆర్సీబీ స్టార్ బ్యాటర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో దంచికొట్టిన రజత్ పాటిదాం దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికవ్వడంతో సంతోషంలో మునిగితేలుతున్నాడు.వన్డే జట్టుకు సెలెక్ట్ కావడంపై స్పందించిన పాటిదార్ తాను .. ఇప్పుడిప్పుడే విధిని కొద్ది కొద్దిగా నమ్ముతున్నా అని వ్యాఖ్యానించాడు.

'నేను విధిని నమ్మడం ఇప్పుడిప్పుడే ప్రారంభించానుఅయితే.. నేను విధి రాతలో రాసున్న వాటి గురించి అతిగా ఆలోచించడం లేదు. వర్తమానంలోనే ఉండాలని అనుకుంటున్నా' అని 30 ఏండ్ల పాటిదార్ తెలిపాడు. ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించిన రజత్ పాటిదార్ టాపార్డర్‌లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. 2022 ఎడిషన్‌లో పాటిదార్ క్వాలిఫయర్ 1లో వేగవంతమైన సెంచరీ బాదాడు. ఈ సీజన్‌లో 8 మ్యాచుల్లో అతడు 55.50 సగటుతో 333 రన్స్ కొట్టాడు. రజత్ పాటిదాంఅయితే.. 16వ సీజన్‌కు ముందు గాయపడిన పాటిదార్ టోర్నీ మొత్తానికదూరమయ్యాడు. ఈ మధ్యే గాయం నుంచి కోలుకున్న పాటిదార్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు ఎంపికయ్యాడు. భారత జట్టు డిసెంబర్ 10న సఫారీ పర్యటనకు బయల్దేరరనుంది. కేఎల్ రాహులనేతృత్వంలోని టీమిండియా అక్కడ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది.వన్డే స్క్వాడ్ : రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), సంజూ శాంసన్(వికెట్ కీపర్), అక్షర్ పటేల్, సుందర్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, ముకేష్ కుమార్, అవేశ్ ఖాన్, అర్ష్‌దీప్ సింగ్, దీపక్ చాహర్.

# హృతిక్ రోషన్ లుక్ అదుర్స్

హృతిక్ రోషన్ తాజాగా నటిస్తున్న చిత్రం ఫైటర్ .. వన్ ఆఫ్ ది మోస్ట్ అవైటెడ్ సినిమాగా ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం

వహిస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్, దీపికా పదుకొనే ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా వయాకామ్ 18 స్టూడియోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి హృతిక్ లుక్‌ను, క్యారెక్టర్ డిటెయిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.

హాలీవుడ్ చిత్రం టాప్ గన్ తరహాలో మన దేశం నుంచి మొట్టమొదటి సారిగా ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈసినిమాలో ఆయన ఎయిర్ డ్రాగన్స్ విభాగంలో స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా అనే స్క్వాడ్రన్ పైలట్ పాత్రలో కనిపించబోతున్నాడు.సినిమా న్యూస్



## దేవా'కే ఇలా ఉంటే ఇక సలార్ వస్తే ఏమైపోతారో?




డిసెంబర్ 22న రిలీజ్ కానున్న సలార్ సినిమా ట్రైలర్ బయటకి వచ్చినప్పటి నుంచి ఆడియన్స్ లో అంచనాలు విపరీతంగా పెరిగాయి. మూడున్నర నిమిషాల ట్రైలర్ సినిమాపై హైప్ ని ఆకాశం తాకేలా చేసింది అంటే ప్రశాంత్ నీల్ ట్రైలర్ ని ఏ రేంజులో కట్ చేసాడో అర్థం చేసుకోవచ్చు.ప్రభాస్ ట్రైలర్ లో ఛత్రపతి తర్వాత అంత మాస్ గా కనిపించి ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చాడు. ట్రైలర్ మధ్యలో ప్రభాస్ ని రివీల్ చేసే ముందు పృథ్వీరాజ్ వచ్చి "దేవా" అని పిలుస్తాడు. ఇక్కడి నుంచి ట్రైలర్ లో ప్రభాస్ ర్యాంపేజ్ ఉంటుంది. ఫాస్ట్ కట్స్ తో ట్రైలర్ స్పీడప్ అయ్యి%ొా% ప్లీజ్ ఐ క్రైండ్లి రిక్వెస్ట్ అంటూ ప్రభాస్ డైలాగ్ చెప్పడంతో ట్రైలర్ ఎండ్ అవుతుంది. అయితే పృథ్వీరాజ్ వచ్చి ప్రభాస్ ని దేవా అన్నదే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది.

సలార్ సినిమా అనౌన్స్మెంట్ సమయంలో "మోస్ట్ వయొలెంట్ మ్యాన్ కాల్డ్ వన్ మ్యాన్ ది మోస్ట్ వయొలెంట్%ొా% సలార్" అన్నాడు ప్రశాంత్ నీల్. పెద్ద మీసాలతో, గన్ పట్టుకోని ఉన్న ప్రభాస్ ఫోటో అప్పట్లో పాన్ ఇండియా రేంజులో వైరల్ అయ్యింది. ఇప్పుడు ట్రైలర్ లో దేవాని చూపించారు అంటే సలార్ సీజ్ ఫైర్ లో ఎక్కువశాతం సలార్ కొడుకు దేవా కథనే ఉంటుంది. పార్ట్ 1 ఎండ్ లో కానీ పార్ట్ 2లో కానీ అసలైన వయొలెంట్ మ్యాన్ సలార్ బయటకి వస్తాడు. దేవాకే ర్యాంపేజ్ ఇలా ఉంటే ఇక సలార్ వస్తే బాక్సాఫీస్ కి పూనకాలు వస్తాయేమో. ఆ క్యారెక్టర్ ని ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ ఎలివేషన్స్ ఇచ్చి ఉంటాడు అనే దానికి శాంపిల్ గా డిసెంబర్ 22న దేవా వస్తున్నాడు.

## ఆయన వల్లనే నేను ఇండస్ట్రీ లో హీరో గా వున్నాను..



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'.. ఈ సినిమాలో క్రేజీ బ్యూటి శ్రీలీల నితిన్ సరసన హీరోయిన్ గా నటించింది.ఈ సినిమాను రైటర్ కమ్ డైరెక్టర్ వక్కంతం వంశీ తెరకెక్కించారు.శ్రేష్ట్ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్ మరియు ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎన్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించిన ఈ మూవీకి రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సోమవారం (డిసెంబర్ 4) గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో నితిన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. "ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా నాకు ఎంతో స్పెషల్.ఇంత వరకు నేను ఇలాంటి కారెక్టర్ అస్సలు చేయలేదు. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీకి థాంక్స్. ఖ్యాతీ, రిత్విక్ పాత్రలతో మీరు ప్రేమలో పడతారు. ప్రతీ పాత్రకు ఇందులో చాలా ప్రాముఖ్యత ఉంటుంది" అని నితిన్ తెలిపారు.యాంగ్రీ స్టార్ రాజశేఖర్ గారు చేసిన 'మగాడు' సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఆ సినిమా సూపర్ హిట్ అయింది కాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో ఉన్నారు. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబట్టే నేను హీరోగా ఇండస్ట్రీ లో ఉన్నాను. ఇలా మళ్లీ మీరు నా సినిమాలో ఇలా స్పెషల్ రోల్ చేసినందుకు థాంక్స్..ఆయన లేకపోతే ఈ సినిమా లేదు. అలాగే హ్యారిస్ జైరాజ్ గారు మంచి మ్యూజిక్ అందించారు. మూవీ లో ఆర్ఆర్ చాలా కొత్తగా ఉంటుంది. డీఓపీ యువరాజ్‌తో నేను మూడు సినిమాలు చేశాను.ఆయనకు నన్ను ఎలా చూపించాలో బాగా తెలుసు అని నితిన్ చెప్పుకొచ్చాడు.

## యష్ అభిమానులకు గుడ్‌న్యూస్

### ఆ రోజు సినిమా టైటిల్ ప్రకటన

'కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో దేశవ్యాప్తంగా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నారు కన్నడ హీరో యష్. 'కేజీఎఫ్-2' తర్వాత ఆయన తదుపరి సినిమా కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ చేయబోయే సినిమా ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తి పెరిగింది. 'యష్-19' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా అప్‌డేట్‌ను అందించారు యష్. డిసెంబర్ 8న ఈ సినిమా టైటిల్ ప్రకటన ఉంటుందని తెలిపారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన దర్శకుడి వివరాలను యష్ వెల్లడించనప్పటికీ.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వ బాధ్యతలను తీసుకోనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా లొకేషన్ సెర్చ్ కోసం యష్ శ్రీలంకలో పర్యటిస్తున్నట్లు సమాచారం.



## కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికి వెళ్లిన నాని

టాలీవుడ్ మూవీ లవర్స్‌తోపాటు నాని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం హాయ్ నాన్న. శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో న్యాచురల్ స్టార్ నాని హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాని 30 (ఔజీనితి 30)గా తెరకెక్కుతున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని అండ్ టీం ఇప్పటికే ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే అభిమానులతో సెషన్‌లో కూడా పాల్గొన్న నాని పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషనల్ యాక్టివిటీస్‌పై ఫోకస్ పెట్టాడు నాని. ఇందులో భాగంగానే కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికెళ్లాడు.

## నేనలా మాట్లాడలేదు

\- కృతి సనన్

జాతీయ పురస్కార గ్రహీత కృతి సనన్ ట్రేడింగ్ మాధ్యమాలను సపోర్ట్ చేస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే! బాలీవుడ్ టాక్‌షో కాఫీ విత కరణ్‌లో ఆమె ట్రేడింగ్ మాధ్యమాలను ప్రోత్సహించారని పలు కథనాలు వచ్చాయి. దీనిపై వివరణ ఇస్తూ కృతి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'కొన్ని మీడియా సంస్థలు నేను మాట్లాడని వాటిని ప్రచారం చేశాయి. ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లతో నాకు అనుబంధం ఉందని రాశారు. అవన్నీ పూర్తిగా అవాస్తవం. నేను ఈ అంశంపై ఎప్పుడూ మాట్లాడలేదు. ఇలాంటి తప్పుడు కథనాలు, నివేదికలపై నేను చట్టపరమైన చర్యలు తీసుకున్నాను. లీగల్ నోటీసులు జారీ చేశాను. ఇలాంటి తప్పుడు రిపోర్టుల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ ఇనస్టా స్టోరీలో పోస్ట్ చేశారు. మిమి చిత్రం తన నటనకుగానూ ఉత్తమ నటిగా ఈ ఏడాది జాతీయ అవార్డును అందుకున్న కృతిసనన. ఇటీవల 'గణపథ్: ఎ హీరో ఈజ్ బోర్న్'తో ప్రేక్షకుల



## యానిమల్' సినిమాకు రివ్యూ ఇచ్చిన త్రిష..

డైరెక్టర్ సందీప్ వంగా రెడ్డి దర్శకత్వంలో రణబీర్ కపూర్, అనిల్ కపూర్, రష్మిక మందన నటించిన యానిమల్. గత శు క్రవారం డిసెంబర్ 1న పాన్ ఇండియా లెవ్లలో ఈ విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్?తో దూసుకుపోతుంది.మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సెన్సేషన్ సృష్టించింది. ఆ తర్వాత రోజుల్లోనూ ఈ కు మంచి కలెక్షన్స్ వస్తున్నాయి. ఇందులో రణబీర్ నటనపై ప్రశంసలు వస్తున్నాయి. అయితే ప్రశంసలతోపాటు%ొా% విమర్శలు సైతం వస్తున్నాయి. ఈ చూసిన కొందరు అడియన్స్ డైరెక్టర్ సందీప్ వంగా రెడ్డిపై విమర్శలు గుప్పిస్తున్నారు. నిడివి చాలా ఎక్కువగా ఉందని.. అలాగే బోల్డ్ సన్నివేశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. ఇందులో రష్మిక మందన ఇలా నటిస్తుందని ఊహించలేదని.. పిల్లలతో కలిసి ఈ చూడలేమంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. విడుదలకు ముందు ఈ కు చాలా పబ్లిసిటీ చేశారని.. కానీ ఫ్యామిలీతో చూడడం కష్టమంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



ఈ క్రమంలోనే తాజాగా త్రిష యానిమల్ పై రివ్యూ ఇచ్చింది. ఈ గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో తన ఆలోచనలను పంచుకుంది. యానిమల్ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. కల్ట్ మూవీ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. దీంతో నెట్టింట త్రిషను ఓ ఆటాడుకుంటున్నారు నెటిజన్స్. ఇంత చెత్త ను కల్ట్ అంటారా?. ఫేక్ ఫెమినిస్ట్ త్రిష అంటూ ట్రోల్ చేస్తున్నారు. అయితే నెట్టింట కామెంట్స్ దారుణంగా రావడంతో తన ఇన్ స్టా స్టోరీని తొలగించింది త్రిష. గతంలో మాన్సూర్ అలీ ఖాన్ చేసిన వ్యాఖ్యలను మరోసారి తెరపైకి తీసుకువస్తూ.

## 'హరోం హర' నా మలుపు తిప్పింది



మామామశ్చీంద్ర తర్వాత సుధీర్ బాబు నటిస్తున్న చిత్రం 'హరోం హర'. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదల అవగా ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. 7 రోజుల్లోనే 10 మిలియన్ వ్యూస్ సాధించి యూట్యూబ్?లో ట్రెండింగ్‌లో నిలిచి సుధీ ర్‌బాబు ఈసారి తప్పనిసరిగా భారీ హిట్ కొడుతాడనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈక్రమంలో టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించి మీడియాతో చిట్‌చాట్ చేశారు. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమాను గతంలో 'సెహరి' అనే చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. 'రెడ్, నేల టికెట్టు' సినిమాల్లో కథానాయికగా చేసిన మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నది.